17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 25 నవంబర్ 2023
పేజీలు : 17

# పోలింగ్ కేంద్రాల్లో 27వ తేదీ లోపు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి...

**-28 సాయంత్రం 5 గంటలలోపు ప్రచారాలు నిలిపివేయాలి -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(నవంబర్24): పోలింగ్ కేంద్రాల్లో 27వ తేదీ లోపు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు సూచించారు. మిగతా 3లో

# ప్రజలు బీజేపీని ఆదరించాలి

**- రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు**

**- అమిత్‌షా ప్రచారంతో నాయకుల్లో నూతన ఉత్సాహం**





గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 24) : ప్రజలు భారతీయ జనతా పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. తెలంగాణలో బీజేపీ పార్టీ భారీ మెజారిటీతో గెలువబోతుందని జోష్యం చెప్పారు. శుక్రవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాకతో కాషాయమయంగా మారింది. అమిత్‌షా వస్తున్నాడని తెలియడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. అమిత్‌షా వచ్చాక ఒకలా, రాక ముందు ఒకలా అన్న తీరుగా బీజేపీ నాయకుల్లో ఉత్సాహం చెలరేగింది. గండిపేట్ మండలం ఏర్పాటయ్యాక రాజకీయ ప్రచారం రోడ్‌షోలో దేశ రాజకీయాల్లో ముఖ్య నేత రావడం ఇదే తొలిసారి కావడంతో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మిగతా 2లో

# కేసీఆర్ టోపీ పెట్టకుండానే అబద్ధాలు చెప్పిండు..



- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు
- మాజీ మంత్రి,కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్
- వికారాబాద్ మండలం,మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ప్రసాద్ కుమార్

వికారాబాద్,మేజర్‌న్యూస్( నవంబర్ 24):ముఖ్యమంత్రి కేసీఆర్ టోపీ పెట్టుకుంటేనే అబద్దాలు మాట్లాడతాడని అనుకున్నానీ, వికారాబాద్ వచ్చినప్పుడు టోపీ పెట్టకుండానే అన్ని వచ్చి అబద్దాలు మాట్లాడడని మాజీ మంత్రి,కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మిగతా 3లో

# మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- నిఖార్సైన కాంగ్రెస్ నాయకుడు కేఎల్ఆర్
- కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 24); ఈ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ఆర్కే పురం డివిజన్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి కి మద్దతు తెలియజేయడానికి విచ్చేసిన మన టి పి సి సి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి ఘన స్వాగత గజమాలతో శాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డితో పాటు పలువురు నేతలు హాజరయ్యారు. మిగతా 2లో



# కష్టం కార్యకర్తలది, భోగం నాయకులది..

-శాశ్వతంగా నాయకుల పల్లకి మోతేనా
-డబ్బు ఉన్నోళ్లకే రాజకీయాలు
-అందరూ గోడమీద పిల్లిలేనా

3లో



# కాంగ్రెస్‌కు ఓటేస్తే... బూడిదలో పోసిన పన్నీరే

- పదేండ్ల అభివృద్ధి ఆగమాగం చేస్తారు
- కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి
- పెద్ద అంబర్ పేట్‌లో మంచి రెడ్డి రోడ్ షో



యాచారం మేజర్ న్యూస్ ( నవంబర్ 24): దారి తప్పి కాంగ్రెస్కు ఓటు వేస్తే పదేండ్లలో చేసిన అభివృద్ధి బూడిదలో పోసిన పన్నీరే అవుతుందని బిఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం అభ్యర్థి ఎమ్మెల్యే కిషన్ రెడ్డి . దండెం రామ్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మిగతా 2లో

# కాంగ్రెస్‌కు ఓటేస్తే... బూడిదలో పోసిన పన్నీరే





**మొదటిపేజీ తరువాయి...** శుక్రవారం నియోజకవర్గంలోని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో కళానగర్. పసుపాముల. కుంట్లూర్ . రాజీవ్ గృాఎహకల్ప లలో మంచి రెడ్డి రోడ్ షో నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృాఎద్ధి కి అత్యధికంగా నిధులు తెచ్చి అభివృాఎద్ధిలో ముందున్నామని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు మున్సిపాలిటీలో కల్యాణ లక్ష్మి. సీఎం రిలీఫ్ ఫండ్. కెసిఆర్ కిట్టు. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలతోటి పేద ప్రజలు ఆర్థికంగా లబ్ధి పొందారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ మాకొద్దు. 24 గంటలు కరెంటు ఇచ్చే బిఆర్ఎస్ ప్రభుత్వమే కావాలని ప్రజలందరూ కోరుతున్నారు. రాత్రవేళ జాగారం చేయాల్సిందేనని ఆయన కాంగ్రెస్ ను విమర్శించారు ప్రాణ త్యాగాలు చేసుకుని... తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ పార్టీ నాయకులు నాశనం చేయాలనుకుంటున్నారని వారిపై మండిపడ్డారు. ఇప్పుడిప్పుడే తెలంగాణ అభివృాఎద్ధి చెందుతుందన్నారు. శాంతిభద్రతల విషయంలో కూడా ఇబ్రహీంపట్నం ప్రజలు కోరుతున్నారని ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు.. బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అబద్ధాలు మానుకోవాలని రోడ్ షోలో మండిపడ్డారు. మున్సిపాలిటీ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఇంకా నియోజకవర్గాన్ని అభివృాఎద్ధి చేస్తానని ప్రజలకు వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గౌని భాస్కర్ గౌడ్. ఈదమ్మల బలరాం. గోవర్ధన్ ప్రవీణ్ చారి. మణికుమార్. మాజీ సర్పంచ్ కళ్లెం ప్రభాకర్ రెడ్డి. జోర్ఖ్యా రామ్. దేవిడి విజయ్ భాస్కర్ రెడ్డి. వేణుగోపాల్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

## అడుగు అడుగునా కాంగ్రెస్ ప్రచారం...- ఘనంగా స్వాగతం పలుకుతున్న స్థానికులు...



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః ఎన్నికల ప్రచారాలు ఉపందుకున్నాయి. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ శంషాబాద్‌లో జెండా చౌరస్తా, బోలైస్ కాలనీ,రేహమత్‌నగర్‌లలో ప్రచారం నిర్వహిస్తూ, మక్తాలోని డాక్టర్ బిఆర్ఎస్ అంబేద్కర్ విగ్రహానికి పూల వేసి ప్రచారంలో చురుగ్గా పాలొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచారం అందరు చేస్తారు కాని దొంగలను, దొరలను తరిమికొట్టి మంచి నాయకుడిని ఎన్నుకోవాలని అన్నారు. బిఆర్ఎస్ చేసిన మోసాలకు పేదవాడు అట్టడుగు స్థాయికి చేరుకున్నారని, పేదల కోసం పనిచేసే పార్టీ రావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేదలకు కోసం ఏర్పాటుచేసిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు 30వ తారీకున చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కొరారు. ఈ





కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్‌పార్టీ మాత్రమే పేదలకు అండ : కస్తూరి నరేందర్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 24) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలో కాంగ్రేస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సంజయ్ యాదవ్ ఆద్వర్యంలో రాజేంద్రనగర్ కాంగ్రేస్ పార్టీ ఎమ్యేల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్ ఎన్నికల ప్రచారంలో బాగంగా రోడ్డుషో నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతు... దేశప్రజలకు పేదలకు గత 60 ఏళ్లుగా అండగా వుంటూ వారి బుభివృద్ధికి దేశాభివృద్ధికి తోడ్పడుతు వస్తుదన్నారు. పేదలకు ఎప్పటికి కాంగ్రేస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందన్నారు. రాజేంద్రనగర్‌లో అభివృద్ధి అనుకునంత స్థాయిలో జరక్కపోవడానికి కారణం నేటి పాలకులే అన్నారు. ఒక్క మున్సిపల్‌లో జరిగినంత అభివృద్ధి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జరగలేదన్నపారు. అందుకని ప్రజలు ఈసారి విజ్ఞతతో ఆలోచించి కాంగ్రేస్ పార్టీ చేతి గుర్తుపై ఓటేసి ఇందిరమ్మ రాజ్యం మళ్లీ తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జల్పల్లి నరేందర్, చెక్కల ఎల్లయ్య, చంద్రశేకర్, తదితర కాగ్రేస్ నాయకులు కార్యకర్తలు భీరీగా పాల్గొన్నారు.



# మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.... కె.ఎల్.ఆర్ అన్న అంటే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో తెలియనివాడు లేడు అన్నారు. నిఖార్సైనా కాంగ్రెస్ నాయకుడు కే ఎల్ ఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ సైనికులు కష్టపడి సబితమ్మను గెలిపిస్తే పార్టీకి కార్యకర్తలకు ద్రోహం చేసి టిఆర్ఎస్ కు అమ్ముడు పోయిందని తెలిపారు. అమ్ముడుపోయిన అమ్మవారిని తక్కు తుక్కు గా ఓడించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కష్టపడి పనిచేసి మహేశ్వరంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, బ్లాక్, మున్సిపల్, కార్పొరేషన్, డివిజన్, అధ్యక్షులు,నియోజవర్గం ఎస్సీ,ఎస్టి ,బిసి, మైనారిటీ సేల్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, మహేశ్వరం , కందుకూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు బీజేపీని ఆదరించాలి

**మొదటిపేజీ తరువాయి...** బీజేపీ అధికారంలోకి రాగానే ముస్లింల రిజర్వేషన్‌ను తొలగించేసి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఆ రిజర్వేషన్లు వర్తింపజేసేలా చేస్తామని అన్నారు. ఎమ్మార్పీఎస్ వర్గీకరణ చేసి మాదిగలను ఆదుకుంటామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతుందని, దీనికి త్వరలోనే చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. బీజేపీ తెలంగాణలో అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన అవినీతిపై విచారణ చేయించి వారిని జైలుకు పంపుతామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎంఐఎం గుప్పెట్లో ఉందని వారు ఏమి చెప్తే అదే బీఆర్ఎస్ పార్టీ చేస్తుందని అన్నారు. తెలంగాణ ప్రజలారా తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. భాగ్యనగరంలోని భాగ్యలక్ష్మి దేవాలయం ఉండాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఎంత ప్రమాదంలో ఉందంటే దేశంలో ఎక్కడా బాంబ్ బ్లాస్ట్ జరిగిన అవి చేసిన వారు హైదరాబాద్ నగరంలోనే దొరుకుతున్నారని అన్నారు. తీవ్రవాదులను పట్టుకోవడానికి ఎన్ఐఏ వచ్చి పట్టుకునే వరకు తెలంగాణ పోలీసులకు తెలియకపోవడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. తాజాగా హైదరాబాద్‌లో ముగ్గురు తీవ్రవాదులను ఎన్ఐఏ పట్టుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలంరెడ్డి, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి : మాజీ వార్డు సభ్యులు అమీన్



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 24) : రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పీరంచెరువు మాజీ వార్డు సభ్యులు అమీన్ వెల్లడించారు. శుక్రవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమీన్ మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్‌పార్టీకి పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి భారీ మెజారిటీ ఖాయమన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్‌ని గెలిపించాలని కోరారు.

## వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ వారు స్కూల్ ఫీజుకు ఆర్థిక సాయం



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక పాఠ శాలలో చదువుతున్న పేద విద్యార్థికి ఆర్థిక సాయంగా శుక్రవారం 10వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు వోలం యాదగిరి మాట్లాడుతూ అందరికి విద్య అనేది అందాలన్న ధ్యేయం పెట్టుకోవాలని అప్పుడే సమాజం మెరుగ్గా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టం కార్యకర్తలది... భోగం నాయకులది

● శాశ్వతంగా నాయకుల పల్లకి మోతేనా ● డబ్బు ఉన్నోళ్లకే రాజకీయాలు ● అందరూ గోడమీద పిల్లిలేనా



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః ఏ రాజకీయ పార్టీకైనా కార్యకర్తే వెన్నుముక. పార్టీ అధికారంలో కి రావాలన్నా, పదికాలాల పాటు అధికారాన్ని చలాయించాలన్నా కార్యకర్తలదే ప్రధాన పాత్ర. కానీ పార్టీ మనుగడకు కారణమువుతన్న కార్యకర్త ఓడిపోతున్నాడు. కష్టం కార్యకర్తలది, భోగం నాయకులది అన్నట్టు తయారైంది పరిస్థితి. ఎలాంటి ప్రయోజనం ఆశించకుండా, కుటుంబానికి దూరం అయ్యి, విలువైన సమయాన్ని వృధా చేసుకుంటూ, జెండా పట్టుకుని ఇంటింటికీ తిరుగుతూ, బ్యానర్లు, ఫ్లెకీలు కడుతూ, నలుగురిని కూడకట్టుకుని నాయకులకు భుజానికి ఎత్తుకుని జై కొడితే... కార్యకర్తలకు మిగిలుతున్నది ఏమిటి వారికి దక్కుతున్న గౌరవం ఏమిటి పార్టీలన్నీ కూరలో కరివేపాకులా వాడుకుని వదిలేస్తున్నారు. అసలు కార్యకర్త అనే వాడు జెండా పట్టుకోకుంటే పార్టీలకు ఉనికి ఎక్కడిది. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ, పార్టీనే నమ్ముకుని, పార్టీ కోసం సర్వస్వం త్యాగం చేసిన ఎందరో కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు లేక, ఎప్పటికీ కార్యకర్తగానే మిగిలిపోతున్నాడు.

**శాశ్వతంగా నాయకుల పల్లకి మోతేనా :**

పార్టీ కార్యకర్తగా ఒక నాయకుడికి సపోర్ట్ చేస్తున్నారు అనుకోండి ఓకే నోప్రాబ్లమ్. ఒక సారి ఓకే, రెండోసారి పర్లేదు, మూడోసారి, నాలుగోసారి, ఆ తర్వాత ఆయన కొడుకు, కూతురు పోటీ. పార్టీ ఏదైనా రెండోసారి ఎన్ని రోజులు ఆయన్ని, ఆయన కుటుంబాన్ని నెత్తిన పెట్టుంకుంటారు. నీ నాయకుడిని నీవు మోయడం వల్ల నీకు ఓరిగిందేమిటి నాయకులు అందరూ కార్యకర్తల భుజాలనే మెట్లుగా మార్చుకుని పదవులు అనుభవిస్తున్నారు. మరి కార్యకర్తల సంగతి ఏంటి సీట్లు, పదవులు అన్నీ నాయకులే తీసుకుంటే మరి కార్యకర్తలు నాయకులుగా ఎదిగేదెప్పుడు తరాలు మారినా కార్యకర్తలు కార్యకర్తలుగానే ఉండిపోవాలా నాయకుల పల్లకీలు మోస్తూనే ఉండాలా ఇంకెప్పుడు ఇస్తారు కార్యకర్తలకు అవకాశాలు కార్యకర్తల స్థాయి నుండి కనీసం 5% మంది కూడా నాయకులుగా ఎదగలేకపోతున్నారు. ఇంకెంతకాలం ఈ దౌర్భాగ్యం. కార్యకర్తలారా... ఆలోచించండి. డబ్బు, సమయం వృధా చేసుకోకండి. ఉద్యోగాల వైపు, వ్యాపారాల వైపు వెళితే మీ కుటుంబాలకు కనీస గౌరవ మర్యాదలు దక్కుతాయి.

**డబ్బు ఉన్నోళ్లకే రాజకీయాలుః**

అవునన్నా కాదన్నా రాజకీయాలు డబ్బు చుట్టూనే తిరుగుతున్నాయి. డబ్బు ఉన్నోళ్ళకే పరిమితమయ్యాయని అంటే అతిశయోక్తి కాదు. డబ్బు లేని సామాన్య కార్యకర్తలు పార్టీనే నమ్ముకుని మోహమాటం, పరువు కోసం పాకులాడుతూ ఒక్క పార్టీనే అంటి పెట్టుకుని ఉండిపోతే, డబ్బున్న ద్వితీయ శ్రేణి నాయకులు అధికారం ఎక్కడుంటే అక్కడికి చేరి తమ ప్రాబల్యంతో సామాన్య కార్యకర్తలను ఆవేదనకు గురి చేస్తున్నారు. రాజకీయ నాయకులు పార్టీలు మారినంత ఈజీగా కార్యకర్తలు జెండాలు మార్చలేకపోతున్నారు. అధికార పక్షం అయినా, ప్రతిపక్ష పార్టీలో ఉన్నా డబ్బులేని సామాన్య కార్యకర్తకు అసలు విలువ లేదు. గుర్తింపు లేదు. అనుభవంలోకి వస్తే తప్ప, యువ కార్యకర్తలకు విషయం బోధపడటం లేదు. అనుభవం అయ్యేలోపు సమయం అంతా వృధా. అలాంటప్పుడు ఓ కార్యకర్త నీకేందుకు ఈ అనవసరపు ఆరాటం, కేవలం వృధా ప్రయాసే. పార్టీ కోసం నిరంతరం కష్టపడి ఎలాంటి గుర్తింపు లేక పార్టీలకు దూరంగా ఉంటున్న కార్యకర్తలు ఎందరో పార్టీల కోసం పోరాడినందుకు వేధింపులు, అక్రమ కేసులు, అరెస్టులు. కనీసం ఇప్పటికైనా గ్రామ స్థాయిలోనూ నిజాయితీపరులైన పార్టీ కార్యకర్తలను గుర్తించి వారికి పదవులు ఇవ్వాల్సినఅవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా వ్యాపారస్తులను, కాంట్రాక్టర్లులను ఎంత దూరం పెడితే పార్టీలు అంత బాగుంటాయి అనటంలో సందేహం లేదు.

**అందరూ గోడమీద పిల్లిలేనా..?**

నిన్నటి దాకా అధికార పార్టీలో అధికారం, పదవులు అనుభవించిన నాయకులు ఆ పార్టీ ఓడిపోతుంది. అంటే చాలు గెలిచే పార్టీ వైపు నిసిగ్గుగా గోడ దూకేస్తున్నారు. దీని కోసం ఈ పార్టీ, ఆ పార్టీ అనే భేధం లేదు. అన్ని పార్టీల్లో ఇదే వరుస. కార్యకర్తలారా ! ఓటరు మహాశయులారా ఒక్కసారి ఆలోచన చేయండి. ఆ పార్టీలో సీటు లేని వాళ్ళు ఈ పార్టీలోకి, ఈ పార్టీలో టికెట్టు ఇవ్వకపోతే ఇంకో పార్టీలోకి అసలు ఏ పార్టీలో టికెట్టు వస్తే ఆ పార్టీలోకి నిస్సిగ్గుగా జంపింగ్ చేస్తున్నారు. టికెట్టు మీద గెలిస్తే.... గెలిచిన పార్టీలోకి దూకేయటం... అభివృద్ధి కోసం అంటూ ముసలికన్నీరు కార్చటం కామన్ పాయింట్ గా మారిపోయింది. ఇక్కడ ఒక్క విషయం గమనించండి. వీళ్ళందరూ మనకు తెలిసిన, సుపరిచితమైన నాయకులే. ఒక్కరూ కూడా కొత్త నాయకులు ఉండరు. ఎన్నికల్లో నీతి, నిజాయితీ ఉన్న పాత వాళ్ళను కచ్చితంగా గెలిపించాల్సిందే. ఇక పోతే గెలిచి సొంత ప్రయోజనాల కోసం పాకులాడే నాయకులను సాగనంపి కొత్త చరిత్రకు నాంది పలకాల్సిన సమయం, అవసరం ఓటర్లకు వచ్చింది. ఈ సారి పార్టీలతో సంబంధం లేకుండా ఎన్నికల్లో నీతి, నిజాయితీ ఉన్న పాత వాళ్ళను కచ్చితంగా గెలిపించాల్సిందే. ఇక పోతే పార్టీలతో సంబంధం లేకుండా నిజాయితీ ఉన్న నాయకులను ఎన్ను కోవలసిన అవసరం మనపైన ఎంతైనా ఉంది.

# పోలింగ్ కేంద్రాల్లో 27వ తేదీ లోపు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి

వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.



**మొదటిపేజీ తరువాయి...** శుక్రవారం పోలింగ్ ప్రక్రియలో భాగంగా చేపట్టాల్సిన విధి విధానాలపై నియోజకవర్గ, మండల పర్యవేక్షణ, పోలింగ్ లోకేషన్ నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలతో పాటు లైటింగ్, ఫ్యాన్, ర్యాంప్, రెగ్యులర్ నీటి సరఫరాతో కూడిన టాయిలెట్స్, త్రాగునీరు, టెంటు, ఫర్నిచర్ ను 27వ తేదీ లోపు సమకూర్చాలన్నారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు లేకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా, పోలింగ్ స్టేషన్ నుండి మొదలుకొని జిల్లా స్థాయి ఎన్నికల అధికారి వరకు సమాచారం తెలుసుకునేందుకు వీలుగా ప్రత్యేకమైన బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మండల, నియోజకవర్గ పర్యవేక్షణ బృందాలతో పాటు పోలింగ్ లోకేషన్ నోడల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు.

★28 సాయంత్రం 5 గంటలలోపు ప్రచారాలు నిలిపివేయాలి.....

ఈనెల 28 సాయంత్రం 5 గంటల లోపు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ ప్రచారాలను పూర్తిగా నిలిపి వేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. ప్రచార కార్యక్రమాలు ముగిసిన అనంతరం హోటల్లు, లాడ్జిలు, ఫంక్షన్ హాళ్లను తనిఖీ చేసి ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులను గుర్తించి నియోజకవర్గానికి నుండి వెళ్లిపోయేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు తెలిపారు. జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో గల చెక్ పోస్ట్ ల వద్ద సిబ్బంది కొరత లేకుండా పకడ్బందీగా నిఘా ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు డబ్బు , మద్యం, బహుమతుల పంపకాల విషయంలో పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. 29న ఈవీఎం, వివి ప్యాట్స్ పంపిణీ కేంద్రాల్లో ఎన్నికల సామాగ్రిని తీసుకువెళ్లిన సిబ్బంది తమ పోలింగ్ కేంద్రాల్లో కావలసిన సౌకర్యాలను సమకూర్చుకోవాలని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పూర్తి సమాచారంతో పాటు పురుషులు, మహిళలు, ట్రాన్స్ జెండర్ల ఓట్ల వివరాలను చూసుకోవాలని అదేవిధంగా ప్రతి సమాచారాన్ని రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈనెల 30 తేదీన నిర్వహించే పోలింగ్ విధులకు సిబ్బంది ఉదయం 5 గంటల లోపు కేంద్రంలో ఉండాలని తెలిపారు. 6 గంటలకు మాక్ పోలింగ్ చేపట్టి 30 నిమిషాల్లో పూర్తి చేయాలన్నారు. మాక్ పోలింగ్ అనంతరం సి.ఆర్.సి ( క్లోజ్ రిజల్ట్ క్లియర్ ) చేయాలని కలెక్టర్ తెలిపారు. సీయు లో మెమోరీ డిలీట్ చేయడంతో పాటు వివి ప్యాట్ లోని స్లిప్పులను తీసివేసి బ్లాక్ కవర్లో సీల్ చేసే ప్రక్రియను ఉదయం 7 గంటల లోపు పూర్తి చేసి మాక్ పోల్ సర్టిఫికేటు ఇవ్వాలని ఆయన తెలిపారు. ఉదయం 7 గంటలకు కచ్చితంగా పోలింగ్ మొదలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం ఆవరణలోకి సాయంత్రం 5 గంటల్లోపు వచ్చిన ఓటర్లకు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియపై రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం సమాచారాన్ని అందజేయాలని ఆయన అధికారులకు తెలిపారు. పోలింగ్ రోజున ఈవీఎం సమస్యలు, టెండర్, ఛాలెంజ్ ఓట్ లు, శాంతి భద్రత ల సమస్యలపై ఫోన్ ద్వారా సమాచారం సంబంధిత అధికారులకు అందించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ నారాయణ అమిత్, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, డిపిఓ అరుణ్ కుమార్, పంచాయత్ రాజ్ ఇఇ ఉమేష్, అడిషనల్ డిఆర్డిఓ స్టెవేన్ నీల్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజస్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు కొడంగల్‌కు ప్రియాంక గాంధీ రాక



పరిగి మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపు కొడంగల్ నియోజక వర్గానికి ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ రానున్నట్లు డిసిసి అధ్యక్షుడు టి. రాం మోహన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొడంగల్ నియోజక వర్గంలో టిపిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించే విజయభేరీ సభకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లా నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సభను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు : ఎంపి రంజిత్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి రంజిత్ రెడ్డి

వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్ (నవంబర్ 24)ః ఈ నెల 23న జరిగిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి విజయవతం చేసిన వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఎంపి రంజిత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. మెతుకు ఆనంద్ ఆద్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆట్లాడుతూ... వికారాబాద్ నియోజకవర్గ దళిత సోదరులకు ఒకే విడుతలో దళిత బందు ఇస్తానని హామి ఇవ్వడం జరిగింది దీంతో వికారాబాద్ దళితుల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. అంతేకాకుండా మరోసారి ఆనంద్ గెలుస్తే వికారాబాద్‌ను ఊహించని విధంగా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ నెల 30న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## కేసీఆర్ టోపీ పెట్టకుండానే అబద్దాలు చెప్పిండు



**మొదటిపేజీ తరువాయి...** ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన వికారాబాద్ మండలం మదనపల్లి, మున్సి పల్ పరిధిలోని గిరిగెట్పల్లి వెంకటాపూర్ తాండ,కోత్రేపల్లి, శివారెడ్డిపేట్,ఎన్నెపల్లి,గంగారం,గాంధీకాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రసాద్ కుమార్ రాకను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాద్ కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేసీఆర్.ఓట్ల కోసం వచ్చిన ప్రతిసారి చెప్పిన అబద్ధాలే మళ్ళీ చెప్పి ప్రజలను మోసం చేస్తున్నాడని, కాంగ్రెస్ మాత్రం చెప్పిందే చేస్తున్నదని చేసేదే చెప్తుందని అన్నారు. ప్రజలందరూ తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 6 గ్యారంటీల పథకాలను గడపగడపకు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గ్రామ గ్రామన బ్రహ్మారథం పడుతున్నారని, ఎన్నికల్లో వికారాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే మన ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. వికారాబాద్ నియోజకవర్గం ఎ మ్మెల్యే మెతుకు ఆనంద్ అభివృద్ధికి నోచుకోలేదని, శిలాఫలకాలు తప్ప అభివృద్ధి కనిపించడం లేదని మండిపడ్డారు. 9 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రోడ్లను పట్టించుకోలేదని ఎమ్మెల్యే ఆనంద్ ఒక కొత్త రోడ్డు వేసిన దాఖలాలు లేవన్నారు. వికారాబాద్ ప్రజలకు ఎంపీ రంజిత్‌రెడ్డి డబ్బులు ఇస్తే లొంగరని, నిజాయితీగా ఉండే కాంగ్రెస్ పార్టీని మాత్రమే ప్రజలు ఆదరిస్తారని అన్నాడు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినైన తనను భారీ మెజార్టీలో గెలిపించాలని ఆయన కోరారు. అధికారంలో వచ్చిన వెంటనే 6గ్యారెంటీ లను తప్పక అమలు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ చిగుళ్లపల్లి మంజుల, బంట్వారం జడ్పీటీసీ సంతోష ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు. ఎస్.రాంచంద్రారెడ్డి, మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అత్యంత అవినీతిపరుడు కేసీఆర్

-ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తాం -బీఆర్ఎస్ కారు స్టీరింగ్ ఓవైసీ చేతిలో
-మాదిగ వర్గీకరణకు కట్టుబడి ఉన్నాం...కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 24):దేశంలో అవినీతి సర్కార్ ఏదైనా ఉందంటే అది కేసీఆర్ సర్కార్ అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మండిపడ్డారు.శుక్రవారం గ్రేటర్ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా నిర్వహించిన రోడ్ షో లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పాల్గొన్నారు.బండ్లగూడ మున్సిపాలిటీ హైదర్శ కోట్ నుంచి బైరాగిగూడ చౌరస్తా వరకు నిర్వహించిన రోడ్ షోలో కమలనాథులు తండోపతండాలుగా తరలివచ్చారు..రెండు కిలోమీటర్ల పొడవు జరిగిన ఈ రోడ్ షోలో బీజేపీ మహిళా నాయకురాళ్లు అడుగడుగునా హారతులు పడుతూ, పూల వర్షం కురిపించారు.దారి పొడవునా విజయ్ కేతనం చూపిస్తూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. అనంతరం బైరాగి గూడ చౌరస్తాలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడారు...తెలంగాణ రాష్ట్రంలో ఎంఐఎం కు భయపడిన కేసీఆర్ కారు స్టీరింగ్ ను ఓవైసీ చేతిలో పెట్టారని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో మాదిగ సోదరులు మాదిగ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా పోరాడుతున్నరని, మాదిగ వర్గీకరణ కోసం కేంద్ర భాజపా ప్రభుత్వం కట్టుబడి ఉందని అమిత్ షా తెలిపారు.తెలంగాణలో ఎంఐఎంకు భయపడిన కేసీఆర్ కారు స్టీరింగ్ ను ఓవైసీ చేతిలో పెట్టారని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కెసిఆర్ ఆయన తనయుడు కేటీఆర్ లను జైల్లో పెడతామని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని అదే సమయంలో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని పేర్కొన్నారు. కెసిఆర్ కుటుంబం అంతా కలిసి తెలంగాణ సంపదను దోచుకుంటున్నారని తెలిపారు. రిజర్వేషన్ల పేరుతో ముస్లింలకు ప్రాధాన్యతనిస్తూ..ఉగ్రవాదులకు అడ్డగా తెలంగాణ రాష్ట్రాన్ని మార్చారని మండిపడ్డారు.ఢిల్లీ నుంచి ఎన్ఐఏ లాంటి కేంద్ర సంస్థలు వచ్చి ఉగ్రవాదుల ఆట కట్టిస్తుంటే...తెలంగాణ పోలీసులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.! తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దినమైన తెలంగాణ విమోచదినాన్ని ఎందుకు అధికారికంగా నిర్వహించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వం అని బిజెపి ప్రభుత్వ హయాంలో తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామని తెలిపారు.హైదరాబాదులో భాగ్యలక్ష్మి మందిరం మంచిగా ఉండి భాగ్యనగర వాసులందరూ సుఖ సంతోషాలతో ఉండాలంటే కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా తోకల శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నామని...ముఖ్యమంత్రిగా బీసీ అభ్యర్థిని నియమిస్తామని తెలిపారు.రానున్న ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు బిజెపిని ఆదరించి కమల పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,బీజేపీ నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్, తోకల శ్రీశైలం రెడ్డి వై.శ్రీధర్, మల్లారెడ్డి, కొమురయ్య,కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్, నిరుడు శేఖర్ ముదిరాజ్ ,ప్రశాంత్ నాయక్,కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు.

# బీజేపీని గెలిపించండి .. అభివృద్ధి చేసి చూపిస్తాం

-బీజేపీ ఎమ్మెల్యేఅభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ -సీఎం హామీలు నీటి మీద రాతలే





మహేశ్వరం,మేజర్ న్యూస్(నవంబరు24): మహేశ్వరంలో బీజేపీని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని మహేశ్వరం బీజేపీ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బండంగ్ పేట్, మీర్‌పేట్ వివిధ కాలనీలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ... ఇప్పుడు ఎలక్షన్లలో గెలవాలని అన్ని అడ్డదారులు తొక్కుతున్నరు. రోజుకు 70 నుంచి 100 శిలాఫలకాలు వేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నరే తప్ప చేసిన అభివృద్ధి శూన్యమని,బడంగ్ పేట మీర్‌పేట్ కార్పొరేషన్లల్లో అధికంగా ఇంటి పన్నులు వేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నరని అన్నారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌తో సమానంగా ఇంటి, నల్లా ఛార్జీలున్నయంటే పరిస్థితి ఎట్లుందో అర్థం చేసుకోండని తెలిపారు.మహేశ్వరంలో 100 పడకల ఆస్పత్రి కట్టిస్తానని మాట తప్పి 30 పడకల ఆస్పత్రికే పరిమితం చేశారని ,డాక్టర్లు సిబ్బంది లేరని ఎలక్షన్లలో గెలవాలని కుల సంఘాల నాయకులకు ప్రతీ ఏరియాలో భూములిస్తూ ఎరవేస్తుండటం సిగ్గు చేటుని అన్నారు.తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన ఈ నియోజకవర్గ బిడ్డ సిరిపురం యాదయ్య కుటుంబాన్ని ఇంతవరకు ఆదుకోలేదని ,బడంగ్ పేటలో 60-70 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న దళితుల భూములను లాక్కుని కట్టిన గ్రంథాలయానికి మంత్రి భర్త పేరు పెట్టుకోవడం సిగ్గు చేటని , అభివృద్ధి పేరుతో దళితుల, పేదల భూములను లాక్కోవడం దుర్మార్గమని తెలిపారు.వందల వేల ఎకరాలు కబ్జా చేసుకున్న బీఆర్ఎస్ లీడర్ల, భూ బకాసూరుల భూములు స్వాధీనం చేసుకునే దమ్ము లేదా ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి ఓ డమ్మీ యని,మేడ్చల్ నుండి వలస వచ్చి పోటీ చేస్తున్నడని,బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలిద్దరూ కాంగ్రెస్ నుండి వచ్చిన వలసపక్షులేనాని అన్నారు.మీకు అండగా ఉంటూ బీఆర్ఎస్ అరాచకాలపై, ప్రజా సమస్యలపై బీజేపీ పోరాడుతున్నదని అన్నారు.వలస పక్షులను ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టాలని తెలంగాణ సమాజానికి చేతులెత్తి వేడుకుంటున్నామని తెలిపారు.వీటిపై ప్రశ్నిస్తున్న బీజేపీ కార్యకర్తలపై దాడులు చేయిస్తున్నరు. గణేష్ మండపాలు పెడితే పోలీసులతో కేసులు పెడుతున్నరు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి చేస్తే కేసులు పెట్టి బెదిరిస్తున్నరని అన్నారు.నందనవనం కాలనీలో మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ చేస్తే పట్టించుకోరని తెలిపారు.తెలంగాణ ప్రజలు ఇంకా మౌనంగా ఉంటే రేపు బొట్టు పెట్టుకని, కంకణం కట్టుకుని కూడా తిరగలేరని ,మీ ఇండ్లమీదకొచ్చి దాడులు చేస్తరని అన్నారు.మీ ఆస్తులను లాక్కొంటరని గల్లీకో ఖాసీం రజ్వీ పుట్టకొస్తడని అన్నారు.. అందుకే బీఆర్ఎస్ ను బొందపెట్టాలి. బీజేపీని గెలిపించి రామరాజ్యం తెచ్చుకుందామాని తెలిపారుబీజేపీ అధికారంలోకి వస్తే పేదలందరికీ ఇండ్లిస్తా,ఉచిత విద్య, వైద్యం అందిస్తాం. ఆరోగ్య బీమా, ఫసల్ బీమా సదుపాయం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు అనితిప్రభాకర్, రమాదేవిశ్రీనివాస్, సామ సంజీవ రెడ్డి,మాల్లారెడ్డి, యాదగిరి, రామ కృష్ణరెడ్డి,శ్రీనివాస్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మాయమాటలు చెప్పెటోల్లు వస్తారు పోతారు : ప్రకాశ్ గౌడ్





శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 24) : ఎన్నికల ప్రచారంలో భాగంగా శంషాబాద్ మండల పరిధిలోని పెద్దతూప్ర, పెద్దతూప్ర తాండ, పాల్మాకుల్, పిల్లోనిగూడ, జూకల్, పెద్దశాపూర్, ముచ్చింత్, మద్ధపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కే.చంద్రారెడ్డి ఆద్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ రోడ్డుషో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతు... తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆద్వర్యంలో అన్నిరంగాలో అభివృద్ధి చెందుతోంది ప్రతిపక్షాల మాయమాలు చెప్పడానికి వస్తుంటారు పోతుంటారు, వారిమాటలు పటించుకోకుండ కారుగుర్తుపై మీఅభివృద్ధికేఈ ఓటెయ్యాలని ప్రజలకు విజప్తి చేశారు. తెలంగాణలో అమలౌతున్న పధకాలు ప్రతి ఇంటికి చేరుకున్నాయి. సంక్షేమం వద్దన్న పార్టీలు ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టేందుకు సంక్షేమ మత్రం ఆలపిస్తున్నారు ఇది ప్రజలు గమనిస్తున్నారన్నారు. అలాంటి వారికి తెలంగాణలో స్థానం లేదన్నారు. రాజేంద్రనగర్ నియోజక వర్గంలో అభివృద్ధి జరుగలేదన్న దద్దమ్మలకు అభివృద్ధి కనిపంచదా అని ప్రశ్నించారు. రాజేంద్రనగర్ ప్రజలు విజతతో అభివృద్ధికే ఓటేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, జడ్పీటీసీ తన్వీరాజు, వైస్ఎంపీపీ నీలం మోహన్ నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం : అందెల శ్రీరాములు యాదవ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు24): బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు.శుక్రవారం నాదర్‌గుల్ పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీ అధ్యక్షులు పంతం బాలక్రిష్ణ యాదవ్, పల్స సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో మీర్‌ఖాన్‌పేట్ గ్రామం నుండి దాదపు 20 యువకులు అందెల శ్రీరాములు యాదవ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ..ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధికి చేసిన ప్రజలకు వివరించాలని కోరారు.పథకాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. పార్టీ చేరిన వారు వార్డు సభ్యులు కడారి మహేష్, నాయకులు పల్స మహేష్,పంతం మల్లేష్, వంగురి మల్లేష్, శివ, శేఖర్‌గౌడ్, బన్నె చంద్రయ్య, శ్రీశైలం, మల్లేష్, ఈ కార్యక్రమంలో ఎగ్గిడి సత్తయ్య, బూచ్చినర్సింహ్మారెడ్డి, వంగూరి శ్రీశైలం యాదవ్, కోమ్మగోని యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకే మన ఓటు...



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 24): కారు గుర్తుకు ఓటు వేసి ముడో వసారి కెసిఆర్ ప్రభుత్వాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా మణికొండ మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బిజెపి మాయా మాటలు నమ్మొద్దని మోసపోవద్దని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభలో సీఎం వరాల జల్లు

- వికారాబాద్‌లో ఎమ్మెల్యే ఆనంద్ ను గెలిపిస్తే ఏకకాలంలో దళిత బంధు విడుదలకు సీఎం హామీ
- గ్రామాల్లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించిన నాయకులు,కార్యకర్తలు



కరీంపూర్ గ్రామంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మండల పార్టీ అధ్యక్షులు అనిల్ తదితరులు.



కోటపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 24):అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో భాగంగా గురువారం వికారాబాద్ లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరైన విషయము విధితమే. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తు... వికారాబాద్ లో రెండోసారి ఏమ్మెల్యే ఆనంద్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తే ఈ ప్రాంత యువతకు దళిత బంధు ఏకకాలంలో విడుదల చేస్తానని సభలో చెప్పడం జరిగిన విషయమై శుక్రవారం కోటపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు అనిల్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వికారాబాద్ లో ప్రజా ఆశీర్వాద సభలో వికారాబాద్ నియోజకవర్గ దళితులందరికీ గుడ్ న్యూస్ చెప్పడం జరిగిందని,

వికారాబాద్‌లో ఎమ్మెల్యే ఆనందును భారీ మెజారిటీతో గెలిపిస్తే నియోజకవర్గంలో ఉన్న దళిత కుటుంబాలకు ఏకకాలంలో ధళిత బంధు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం సంతోషకరమైన విషయమని గుర్తు చేశారు. ఈ విషయమై ఎంపీ రంజిత్ రెడ్డి ఎమ్మెల్యే ఆనంద్ లు సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలి పినరాని అన్నారు. ఈ విషయాన్ని పురస్కరించుకొని గ్రామ గ్రామాన దళిత యువత సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. గత 75 ఏళ్ల పాలనలో ఏ ప్రభుత్వం దళిత బిడ్డలను గుర్తించలేదని గమనించిన సీఎం కేసీఆర్ దళిత కుటుంబానికి 10 లక్షల చొప్పున దళిత బంధు సాయం ప్రకటించినందుకు దళిత కుటుంబాలందరూ కెసిఆర్ కు ధన్యవాదాలు తెలిపారు.కోటిపల్లి మండల పరిధిలోని వికారాబాద్ నియోజకవర్గంలోని 12 గ్రామాలకు సంబంధించిన గ్రామాల్లో పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుందరి అనిల్, సర్పంచ్ సంగం అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, పిఎస్‌సిఎస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు సత్యం, వైస్ ఎంపీపీ ఉమాదేవి, ఎంపీటీసీ బందయ్య, ఆయ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# డాక్టర్ మెతుకు ఆనంద్‌ను గెలిపించండి

## ప్రతి దళిత కుటుంబానికి దళిత బందు వస్తుంది

- ప్రజల్లో ఉండి, నేరుగా ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించిన డాక్టర్ ఆనంద్‌ను గెలిపించండి
- మెతుకు ఆనంద్ మళ్లీ రావాలి వికారాబాద్ మరింత అభివృద్ధి జరగాలి
- ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్ సతీమణీ డా.సబితా ఆనంద్



ఎర్రవల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న డా.సభితా ఆనంద్.

వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్(నవంబర్24)ఃడాక్టర్ మెతుకు ఆనంద్ ను గెలిపించండి ప్రతి దళిత కుటుంబానికి దళిత బందు వస్తుందని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్ సతీమణీ డా.సబితా ఆనంద్ తెలిపారు. శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ మండలం ఎర్రవల్లి గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అనంతరం గురువారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో వికారాబాద్ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు పథకం వర్తింప చేస్తానని హామీ ఇవ్వడంతో, సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఆమె పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రజల్లో ఉండి, నేరుగా ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించిన డాక్టర్ ఆనంద్ ను గెలిపించాలని అన్నారు.మెతుకు ఆనంద్ మళ్లీ రావాలి వికారాబాద్ మరింత అభివృద్ధి జరగాలి అని ఆమె పేర్కొన్నారు.కావున ప్రజలు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కోట్ పల్లిలో జోరందుకున్న కారు

**– తాండూరు ఎంఐఎం అధ్యక్షుడు అబ్దుల్ హది**



కోటపల్లి లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించిన నాయకులు.

కోటపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 24): ప్రతిరోజు ప్రజల సమస్యలపై పోరాడే నాయకుడు తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అని తాండూరు ఎంఐఎం అధ్యక్షుడు అబ్దుల్ హది అన్నారు. శుక్రవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోటపల్లి మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన గడపగడపకు తిరుగుతూ టిఆర్ఎస్ అమలు చేస్తున్న మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో ఏ పాలకులు చేయని అభివృద్ధిని బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల కాలంలో చేసిందని అన్నారు. తాండూరు పట్టణంలో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదించడంతో తాండూరు ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. తాండూరుతో పాటు అన్ని గ్రామాలను సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు గల్లి గల్లి లో సిసి రోడ్డు, ప్రతి గ్రామంలో ప్రకృతి వనం, గ్రామ చుట్టూరా పచ్చని చెట్లు, మహిళలకు ఇబ్బంది లేకుండా ఇంటింటికి తాగునీరు, రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, ఆసరా పింఛన్లు నువ్వంటే అద్భుతమైన పథకాలతో ప్రజల గుండెల్లో సీఎం కేసీఆర్ చెరగని ముద్ర వేసుకున్నారు. సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న తెలంగాణను కొట్లాడి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసుకుని ఈ తెలంగాణ రాష్ట్రంలోని కష్టాలను దశలవారీగా పరిష్కరిస్తూ అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో తెలంగాణ నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయాలంటే తెలంగాణ ప్రాంత స్థానిక నాయకులకు అవకాశం ఇవ్వాలన్నారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి ఢిల్లీ నాయకుల చేతుల్లో అధికారం పెడితే గల్లి కష్టాలు తీరవని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ వానాకాలం పత్తి సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

**★ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**



మద్దతు ధర గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(నవంబర్24)ఃరైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో పత్తి సేకరణ సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన పత్తి మద్దత్తు ధర తెలిపే గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఖరీఫ్ వానాకాలం సీజన్ 'ఏ గ్రేడ్ పత్తి క్వింటాల్‌కు 7020/- రూపాయలు, మామూలు బి గ్రేడ్ రకానికి 6920/- చొప్పున మద్దతు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడి, బాగా ఆరబెట్టిన పత్తిని జీన్నింగ్ మిల్లులకు తీసుకువస్తే మద్దతు ధర లభిస్తుందని సూచించారు. పత్తి కొనుగొలుకు జిల్లాలో 14 పత్తి కొనుగోలు కేంద్రాలను జీన్నింగ్ మిల్లులలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే వికారాబాద్, తాండూర్, మార్పల్లి, ధరూర్, కొడంగల్, కోటిపల్లి లలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి సి ఐ ) కొనుగోలు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు 97 మంది పత్తి రైతుల నుండి 171.58 మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేయడం జరిగిందని తెలియజేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలని, వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# పరిగి మార్కెట్ కమిటీకీ

## నేటి నుంచి డిసెంబర్ 7వరకు సెలవులు

- డిసెంబర్ 8న పరిగి మార్కెట్ కమిటీ పునఃప్రారంభం
- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(నవంబర్24)ఃజిల్లాలో శాసనసభ ఎన్నికలు నిర్వహిస్తున్నందున పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఈనెల 25 నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు సెలవులను ప్రకటించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ సి. నారాయణ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రైతులు, వ్యాపారస్తులు, ప్రజలు అసౌకర్యానికి గురి కాకుండా ఇట్టి విషయాన్ని గమనించాలన్నారు. తిరిగి డిసెంబర్ 8వ తేదీన యధావిధిగా మార్కెట్ యార్డును పున:ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన

# బీఆర్ఎస్ పార్టీ పిఎసిఎస్ చైర్మెన్ సుభాన్ రెడ్డి



వికారాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్24)ఃబీఆర్ఎస్ పార్టీకి చెందిన కొత్తగడి పిఎసిఎస్ చైర్మన్ సుభాన్ రెడ్డి శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని ప్రసాద్‌కుమార్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకుడు నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీని వీడి మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఆయనకు ప్రసాద్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# తెలంగాణలో అధికారం కాంగ్రెస్‌దే

## -ఆరు గ్యారంటీలతో పేదలకు న్యాయం -పామెన భీం భరత్‌ను భారీ మెజార్టీతో గెలుపించాలి





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 24) : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని చేవెళ్ల సహకారం సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, సోసైటి డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీం భరత్ తరపున శుక్రవారం మండలంలోని చేవెళ్ల, ఆలూర్, గొల్లపల్లి, ముడిమ్యాల, ఇబ్రహీంపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని ఆరు గ్యారంటిలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేసి పామెన భీంభరత్ గెలుపుకు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 6గ్యారంటి పథకాలు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం, రూ.500లకే గ్యాస్‌సిలిండిర్, ఆర్టీసీ బస్సులో మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణం, ఇళ్లు లేని వారికి ఇంటి నిర్మాణంకు రూ.5లక్షల సాయం, ఉద్యమకారుల కుటుంబాలకు 250గజాల ఇంటి స్థలం, రైతుభరోసా ద్వారా రైతులు, కౌలు రైతులకు ప్రతియేటా రూ.15వేల పెట్టుసాయం, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు, వరి పంటకు రూ.500 బోనస్‌గా ఇస్తామని, గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత కరెంట్, చేయూత ద్వారా నెలకు రూ.4వేల పింఛన్, రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10లక్షల వరకు పెంచనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మాయమాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి విశేషస్పందన లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి,ఎంపీటీసీ గుండాల రాములు, ఉపసర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్లారెడ్డి, ఆశోక్, నియోజకవర్గం మైనార్టీ ప్రధాన కార్యదర్శి చాన్‌పాషా, మాజీ సర్పంచ్ మల్లేష్, నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గజ్జెల యాదయ్య, నరేష్, శ్రీనివాస్, హైమద్, బాసిర్, మహిపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# రేవంత్‌రెడ్డి బహిరంగసభను జయప్రదం చేయండీ : మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 24) : నేడు షాద్‌నగర్ పట్టణంలోని పాత జాతీయ రహదారి ప్రక్కన ఉన్న యాగశాల ప్రాంగణం వద్ద కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాంగంగా నిర్వహించే విజయభేరి భారీ బహిరంగసభకు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాజరవుతున్నారని, బహిరంగసభను జయప్రద చేయాలని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. బహిరంగసభకు సంబంధించిన ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సభకు దాదాపు 60 నుంచి 70 వేల మంది హాజరుకావ చ్చని అంచనా వేశారు. అదేవిధంగా కొందరు పార్టీ మారుతూ విమర్శలు చేసి వెళుతున్నారని, అది సరైన పద్ధతి కాదన్నారు. పార్టీలో గౌరవంలేదనే కారణంతో విమర్శించడం సరికాదని, గౌరవం అనేది ఇచ్చిపుచ్చుకునే విషయంలో ఆధారపడి ఉంటుందన్నారు. కాంగ్రెస్ గెలుపుకు నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలో సాగుతున్న పాలనపట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. డబ్బుతో ప్రజలను కొనేందుకు ఇతర పార్టీలు చూస్తున్నారని, ఈ సారి ప్రజలు ప్రలోభాలకు లొంగే పరిస్థితి లేదని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, రఘు, శివశంకర్‌గౌడ్, బాబర్‌ఖాన్, కోన దేవయ్య, ఖాదర్‌గోరి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

## కాంగ్రెస్ పార్టీలో చేరిన జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ జహంగీర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్24):జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చారు మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ జహంగీర్. గురువారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సభలో రేవంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన షేక్ జహంగీర్ కు బడంగ్ పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ. మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే ఎల్ ఆర్ గెలుపు ఖాయమని అన్నారు. కాంగ్రెస్ సైనికులు కష్టపడి సబితమ్మని గెలిపిస్తే పార్టీకి,కార్యకర్తలకు ద్రోహం చేసి బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకు సరైన గుర్తింపు లేదని ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా బిఆర్ఎస్ నాయకుల తీరు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కష్టపడి పనిచేసే మహేశ్వరంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని దీమా వ్యక్తం చేశారు.

# తక్కలపల్లిలో జోరుగా కొనసాగుతున్న చెయ్యి గుర్తు ప్రచారం

- ప్రజల హామీలు నెరవేర్చని కెసిఆర్ ప్రభుత్వం
- హస్తం గుర్తుకు ఓటేసి.. భారీ మెజార్టీతో గెలిపించండి
- మాజీ ఎంపిటిసి గడల మాధవి మల్లేష్



యాచారం మేజర్ న్యూస్ నవంబర్( 24) : మండల పరిధిలో తక్కల్లపల్లి గ్రామంలో మాజీ ఎంపిటిసి గడల మాధవి మల్లేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డి గెలువు కోసం ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం అనంతరం ఆమె మాట్లాడుతూ పదేండ్ల లో కెసిఆర్ ప్రభుత్వం పేద ప్రజలకు ఏమి చేయలేదన్నారు. ఇంటింటికి ప్రచారంలో హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందలేదన్నారు. కెసిఆర్ పరిపాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు. దళిత బంధు. బీసీ బందు ఊరికి ఒక్కొక్కరికి ఇవ్వడం తప్పుపట్టారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులే లబ్ధి పొందారు. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ ఇవ్వాలని ఇంటింటి ప్రచారంలో ఓటర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోరే జగదీష్ రావు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 27వ డివిజన్లో భారతీయ జనతా పార్టీ గెలుపుకు ప్రచారం

## డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 24); భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ను కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గడప గడపకు సీర్ల హిల్స్, ప్రగతి హిల్స్ కాలనీలలో స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి పాదయాత్ర నిర్వహించారు. ఎం ఎం సి లోని 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి మహిళా మణులతో కాలనీవాసుల తో గడప గడప బిజెపి గెలవడానికి శుక్రవారం ముమ్మారంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు యాదవ్ పెద్ద కుమార్తె అందెల సోనీ బడంగ్ పేట్ కార్పొరేషన్ బిజెపి మహిళా అధ్యక్షురాలు మమత కార్పొరేటర్ సునీత ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రచారం చేశారు. కార్పొరేటర్ బిక్షపతి చారి మాట్లాడుతూ.... మీర్పేట్ కార్పొరేషన్ లో ఇంటి బిల్లులు విపరీతంగా పెంచారు. మూడు రోజులకు ఒకసారి ఇబ్బంది పెడుతున్నారని పేరుకే కార్పొరేషన్ అయ్యింది కానీ జనాభా అనుగుణంగా కార్పొరేషన్స్ సిబ్బంది పెరగలేదని డబల్ బెడ్ రూమ్ ఇల్లు దళిత బెండు బీసీ బందు ఎక్కడ ఇచ్చారని ఆయన ప్రశ్నించారు....? టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను దోచుక తిన్నారని రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బిజెపి మీ అందరి సమస్యలు పరిష్కరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి అధ్యక్షులు రుద్ర వెంకటేష్, మల్లెష్, ప్రధాన కార్యదర్శి ఎర్రగడ్డ రమేష్, చందు, గోపాల్, సత్తయ్య, లక్ష్మి, పల్లవి, ఇంద్ర, కృష్ణవేణి, ప్రతిభ, జ్యోతి, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పలు కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కాలనీవాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో గడప గడపకు సంక్షేమం

★ నోములలో గడప గడపకు బీఆర్ఎస్ విస్తృతంగా ప్రచారం

★ ప్రచారంలో పాల్గొన్న మంచిరెడ్డి మౌనిక ప్రశాంత్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 24) : బీఆర్ఎస్ పాలనలో గడప గడపకు సంక్షేమం అందిందని, కారు గుర్తకు ఓటేసి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కోడలు శుక్రవారం నోములలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలను ఓటు అభ్యర్థించారు. గత పదేళ్లుగా నియోజకవర్గానికి వేల కోట్లు నిధులు తెచ్చి అభివృద్ధి చేశారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ మంచిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఓటర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాల్‌రాజ్, ఎంపీపీ నర్మద, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ దండేట్కర్ రవి, మాజీ సర్పంచ్ దండేట్కర్ మేఘన రవి, గ్రామ అద్యక్షుడు బత్తుల కర్ణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంట హనుమంతు, సీనియర్ నాయకులు చింతకింది చక్రపాణి, జంగయ్య, నాయకులు చింతకింది విరేష్ ముదిరాజ్, దూసరి లావణ్య, మంగళారం రాములు, ఎంపిటిసిలు అనిత, సుకన్య, నాయకులు చిత్రం సునీత, బుట్టి సుగుణ, నల్ల సునీత, నాగరాజు, శ్రీకాంత్, పొలమోని విష్ణు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్, వెంకటాపూర్లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటికి ప్రచారం



బాలపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 24); మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పెట్ మునిసిపల్ కార్పొరేషన్ మల్లాపూర్, వెంకటపూర్ గ్రామాల్లో మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లను వివరిస్తూ ఎన్నికల ప్రచారంలో భాగంగా టీ పీ. సీ. సీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, రమాదేవి,ఎంపీటీసీ జంగయ్య, సతీష్ గౌడ్, ప్రవీణ్, రీయసత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో గిరిజనులను తప్పుదోవ పట్టించేందుకు యత్నం

● సేవాలాల్ మహారాజ్‌ను అవమానించారని ప్రచారం సరైంది కాదు ● విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబరు 24): ఓటమి భయంతో బీఆర్ఎస్ నాయకులు గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్‌ను టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అవమానించారని ఆరోపణలు, విష ప్రచారం చేయడం సరైంది కాదని కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు సర్పంచ్ డాక్యానాయక్, మున్సిపల్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం వారు కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

గత రెండు రోజుల క్రితం ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన బహిరంగ సభలో గిరిజన నాయకుడు సేవాలాల్ చిత్రపటాన్ని రేవంత్‌రెడ్డికి ఇస్తున్న క్రమంలో అవమానించారని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంతో మార్ఫింగ్ వీడియోలో పెడుతున్నారని ఆరోపించారు. సేవాలాల్ మహరాజ్ చిత్రపటాన్ని అందించిన వ్యక్తియే స్వయంగా తాను రేవంత్‌రెడ్డికి చిత్రపటాన్ని అందించాను, ఎలాంటి అవమానం జరగలేదని చెప్పడం జరిగిందన్నారు. ఓటమి భయంతో గిరిజన సోదరులను తప్పుదోవ పట్టించేందుకు బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించి సోషల్ మీడియంలో ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. ఎన్నీ జిమ్మిక్కులు చేసినా ఈ సారి కొడంగల్‌లో బీఆర్ఎస్ ఓటమి ఖాయమని, రేవంత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, నాయకులు రాజునాయక్, సుభాష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఓడిపోతమనే భయంతోనే అందరికి దళితబంధు ప్రకటన

● ఎమ్మెల్సీ యాదవరెడ్డి,సుభాష్‌యాదవ్.ఆరోపణ
● ఎవ్వరు నమ్మరు,నమ్మొద్దు.● మొదటనే మోసం,చివరెక్కడ.



మర్పల్లి మేజర్‌న్యూస్ (నవంబర్ 24)ఈఎన్నికలలో ఓడిపోతామ నే భయంతో అందరికి దళిత బందు అని ఏవో మోసపూరిత వాగ్దానాలు సి.ఎం కేసిఆర్ చేశా రని అదిఎవ్వరు నమ్మరు, న మ్మొద్దని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, సుభాష్‌యాదవ్‌లు విలేఖర్ల సమావేశంలో పేర్కోన్నారు. మం డలంలోని పట్లూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నాడుయన పాల్గోని ప్రసంగించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయనమాట్లాడుతూ వికారాబాద్‌లో నిర్వహించినసభలో సి.ఎం కేసిఆర్ చివరగా తను ఓటమిని చవిచూస్తామనే భయంతో ప్రతి దళితునికి దళిత బందు ఇస్తానని పేర్కోనడం హాస్యస్పదమని అన్నారు. మొదటగా ఈటలరాజెందర్ ను ఓడిద్దామని హుజురాబాద్‌లో ప్రవేశపెట్టిన దళితబందు నేటికిఏ ఒక్కరు లబ్ధిపొంది అభివృద్ధి చెందింది లేదని ఆయా నియేజక వర్గాలలో ఎమ్మేల్యేల అనుచరులు మాత్రమే దళితబందు పొందారనివారు దుయ్యబట్టారు.ఎవ్వరు నమ్మేస్థితిలో లేరని కేసిఆర్ అబద్దాల కోరని ఎవ్వరు నమ్మకూడదనీ వారు సూచించారు.గెలిచేది కాంగ్రెస్ ప్రభ్యూవమని అభివృద్ధి అప్పు డుచేసిచూపెడుతా మని వారు తెలిపారుఈకర్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు యు. రవిందర్,సుభాష్‌యాదవ్‌లు పాల్గోన్నారు.

# తాండూరు ప్రాంతాన్ని అన్నీ రంగాలలో భ్రష్టు పట్టించిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

● ఈ ప్రాంతంలో డ్రగ్స్ కల్చర్ తెచ్చారు
● ముందు చూపుతో ఉండక పోతే తాండూరును అమ్ముకుంటారు



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః తాండూరు ప్రాంతాన్ని అన్నీ రంగాలలో స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి భ్రష్టు పట్టించారు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, జిల్లా లైబ్రరీ మాజీ ఛైర్మన్ ఇన మురళీ కృష్ణ గౌడ్ పేర్కొన్నారు తాం దూరు పట్టణంలోని కొడంగల్ రోడ్ మార్గంలో గల తన గెస్ట్ హౌస్ లో అకుడుశుక్రవారం నాడు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే ను యువ కుడు అని గెలిపిస్తే ఈ ప్రాం తాన్ని డ్రగ్స్ కల్చర్, మాఫియా గ్యాంగ్ లకు నిలయంగా మార్చరు అని ఆయన అన్నారు ఇప్పుడు ఎన్నికల సమయం కావడంతో ఇతర ప్రాంతాల కు చెందిన వ్యక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు అని అన్నారు పట్టణంలోనీ అనేక లడ్జీ ల తో పాటు సాయి పూర్, మల్రెడ్డి పల్లీ, తదితర ప్రాంతాలలో కొత్త వారు దిగారు అని అన్నారు లోకల్ వ్యక్తులను వదిలి బయటి వాళ్ళను దింపడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు అక్కడక్కడ రౌడిజనికి కూడా పాల్పడుతున్నారు అని అన్నా రు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తాండూరు ప్రాంతానికి చేసిన అభివృద్ధి పనులు కొత్త గా ఏమి లేవు అని గతంలో మంజూరు ఇన పనులనే తాను మంజూరు చేసినట్లు చెబుతున్నారు అని విమర్శించారు. ఓటర్ రింగ్ రోడ్, పలు బ్రిడ్జి లు, కా గ్న, వంతెన ఇంకా అనేక పనులు గతంలో చేపట్టినవే అని నేషనల్ హైవే సెంట్రల్ గవ ర్నమెంట్‌కు సంబందించినది అని గుర్తు చేశారు. ఈ ప్రాంతం ప్రజలను మోసం చేయడానికి ఎన్నో అబద్ధాలు ఆడుతున్నారు అని అన్నారు. తాను ఉన్నా విషయ లను చెప్పగానే ప్యాకేజీ లీడర్స్ ను దింపి ఎదురు దాడికి దిగడం అలవాటుగా చేసుకున్నారని అన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే కు శత్రువులుగా ఉన్నా వారే ఇప్పుడు అయన చుట్టూ ఉన్నారు. అని ఆయన కోసం పని చేసిన వారు ఒక్కరూ కూడ లేరు అని మురళీ కృష్ణ గౌడ్ అన్నారు. దగా కొరులను నమ్మవద్దు అని ప్రజలకు మేలు చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి కి మద్దతు గా ఉండి గెలిపించుకోవాలని అని మురళీ కృష్ణ కోరారు. ఈ సమావేశంలో నేతలు రాకేష్ మహారాజ్, ఇందు రు నరేందర్, హన్మంతు, పాల్గొన్నారు.

# మరో సారి బీఆర్ఎస్‌కు అవకాశం కల్పించండి

● అభివృద్ధి చూడండి ● ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి



ప్రచారంలో భాగంగా రొట్టెలు చేస్తున్న ప్రతిమా రెడ్డి.

పరిగి, మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పుల మహేష్ రెడ్డికి మరో సారి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమా రెడ్డి కోరారు. శుక్రవారం పరిగి మార్కెట్లో తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మహేష్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పరిగి నియోజక వర్గ రూపు రేఖలు మారాయని, ఎమ్మెల్యేగా మరోసారి గెలిపిస్తే పరిగి పట్టణంతో పాటు నియోజక వర్గం మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సంక్షేమంలో మొదటి స్థానంలో ఉందన్నారు. పేదల సంక్షేమం కోరుకునే బీ ఆర్ఎస్ పార్టీకి మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. నమూనా ఈవీఎం తో తిరుగుతూ పార్టీ గుర్తు పై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మీ బిడ్డను ఆశీర్వదించండి

● అభివృద్ధికి పట్టం కట్టండి ● బయటి వ్యక్తుల మాటలు నమ్మితే 10 సవంత్సరాలు వెనక్కు పోతం
● జడ్పీటీసీ ప్రమోదిని రెడ్డి



బషీరాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్24)ఃమీ బిడ్డ తాండూరు ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి అభివృద్ధికి పట్టం కట్టండని జడ్పీటీసీ ప్రమోదిని రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారంలో భాగంగా బషీరాబాద్ మండలం జీవన్గీ, గంగ్వార, క్యాద్గిరా, నావంద్గి గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా ఆమె గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి రోహిత్ రెడ్డిని గెలిపించాని కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... బయటి వ్యక్తుల మాటలు నమ్మితే 10 సవంత్సరాలు వెనక్కు పోతామని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# తాండూరుకు నేడు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రాక

★ తాండూరులో భారీ ఏర్పాట్లు చేస్తున్న నేతలు



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణాని కి నేడు శనివారం నాడు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రానున్నారు. మధ్యాహ్నం 2:00 ప్రాంతంలో ఇక్కడ నిర్వహించే రోడ్ షో ప్రోగ్రాంలో ఆయన పాల్గొననున్నారు.ఇందుకు సంబంధించి వివరాలను శుక్రవారం నాడు తాండూరులో జరిగిన మీడియా సమావేశంలో తాండూరు జనసేన పార్టీ అభ్యర్థి శంకర్ గౌడ్,జిల్లా బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ వెల్లడించారు. పట్టణంలోని ఇందిరా చౌక్ ప్రాంతంలో ఈ రోడ్డు షో ను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ రోడ్ షో కు తాండూరు పట్టణం తోపాటు నియోజకవర్గం లోని పెద్దేముల్,బషీరాబాద్, యాలాల, తాండూరు,కోట్ పల్లి,మండలాల నుంచి బీజేపీ,జనసేన పార్టీల తోపాటు పలువురు యువకులు పెద్ద ఎత్తున తరలి రానున్నట్లు వారు పేర్కొన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో ఈ సభ జరగనున్నట్లు వెల్లడించారు.

# పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటికి 25 నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు సెలవులు

★ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



పరిగి మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః జిల్లాలో శాసనసభ ఎన్నికలు నిర్వహిస్తున్నందున పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఈనెల 25 నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు సెలవులను ప్రకటించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ సి. నారాయణ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రైతులు, వ్యాపారస్తులు, ప్రజలు అసౌకర్యానికి గురి కాకుండా ఇట్టి విషయాన్ని గమనించాలన్నారు. తిరిగి డిసెంబర్ 8వ తేదీన యధావిధిగా మార్కెట్ యార్డును పున: ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

# పేదల కష్టాలు తీర్చే పార్టీ బిఎస్పి

- ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా
- బీఎస్పీ అభ్యర్థి జి.క్రాంతి కుమార్



జిన్నారం గ్రామంలో ప్రచారం నిర్వహించిన
వికారాబాద్ డిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతి కుమార్.

కోటపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః ఎన్నో పార్టీలు ఎంతోమంది నాయకులు వచ్చి పాలించిన పేదల కష్టాలు మాత్రం తీరలేవని పేదల కష్టాలు తెలుసుకుని అభివృద్ధి చేసే పార్టీ బి ఎస్ పి పార్టీ ఒక్కటేనని ప్రజలు ఆశీర్వదించి ఏనుగు గుర్తు కు ఓటు వేసి గెలిపిస్తే వికారాబాద్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బిఎస్పి అభ్యర్థి క్రాంతి కుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిన్నారం ఎన్నారం గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని గడపగడపకు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆయన మాట్లాడుతూ... ఇంతవరకు కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలు అధికారం చేపట్టి ఉన్నవాళ్లను మాత్రమే అభివృద్ధి చేశారని, పేదలను పట్టించుకున్న దాఖలాలు లేవని నేడు కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్న ప్రజలను చూస్తే తెలిసిపోయింది అన్నారు. పేదల ఒక బిఎస్పి అని గ్రామాలలోకి ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని అధికారం చేపట్టి కళ్లకు కనిపించకుండా తమ కుటుంబాన్ని అభివృద్ధి చేసుకునేందుకు జేబులు నింపుకునే నాయకల ను చూసామన్నారు. ప్రతి పేదవాడి కడుపు కోత తీరాలంటే పేదల వైపు ఉండి పోరాడే బీఎస్పీ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. స్వతంత్రం వచ్చి ఇన్ని ఏళ్ళు అయినా పేదల కష్టాలు మాత్రం తీరలేవని గుర్తు చేశారు. పేదల కష్టాలు తీర్చుకునేందుకు అంబేద్కర్ ఇచ్చిన ఓటు అనే ఆయుధముతో సమస్యలు తీర్చే మంచి నాయకున్ని ఎంచుకుంటే మీ కష్టాలు తీరి అభివృద్ధి చెందుతారన్నారు. వారం రోజుల కల్లబొల్లి మాటలను పక్కనపెట్టి పేదల కష్టాలను తీర్చే మంచి నాయకులను మీరే ఎంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల బిఎస్పి పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## నేడు రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి

- షాద్ నగర్‌కు శనివారం టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి రాక
- షాద్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ
- బహిరంగ సభకు భారీగా తరలిరండి
- కేశంపేట్ జెడ్పీటీసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



కేశంపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 24) : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా షాద్ నగర్ పట్టణానికి రేవు శనివారం టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. రేవంత్ రెడ్డి బహిరంగ సభ కోసం భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, నాయకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా సభకు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీని బలపర చాలని విన్నవిస్తున్నాను. పాత జాతీయ రహదారి పక్కన యాగశాల స్థలం వద్ద కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ అతిరథ మహారదులు తరలి రాబోతున్నారు. అని కేశంపేట్ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మేజర్ న్యూస్ తో తెలిపారు.

## పీర్జాదిగూడలో కాంగ్రెస్ జోరు



మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరటం ఖాయమని పీర్జాదిగూడ అద్యక్షుడు తుంగతుర్తి రవి అన్నారు.మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.చేతి గుర్తుకి ఓటు వేసి వజ్రేషన్నన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ...రాష్ట్రంలో అవినీతి పాలన రాజ్యమేలుతుందనీ, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు.ఈ కార్యక్రమములో పీర్జాదిగూడ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,ఎస్.సి సెల్ నాయకులు,బి.సి సెల్ నాయకులు,సి.పి.ఐ నాయకులు,మైనారిటీ సెల్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ
చేస్తున్న అంబేడ్కర్ సంఘం నాయకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 24): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం కొడంగల్ మండల పరిధిలోని టేకుల్‌కోడ్ గ్రామంలో భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర దళిత సంఘాల ఐక్యవేదిక సలహాదారు, ప్రముఖ వాగ్దేయకారులు రాజలింగం మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు, అడ్వకేట్ వెంకటయ్య, ఎరన్‌పల్లి శ్రీనివాస్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు సూర్యనాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్, మాజీ ఎంపీటీసీ పాండు, ఉప సర్పంచ్ బస్వరాజ్, దస్తప్ప, శకనప్ప, రాజు, అంజిలప్ప, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి బ్యాగులో డబ్బుల తరలింపు

- పక్క సమాచారంతో పట్టుకున్న పోలీసులు
- బైకుపై వెళుతుండగా పట్టివేత
- తనిఖీల్లో రూ.రూ. 44,84,500 నగదు స్వాదీనం
- సీజ్ చేసిన బషీరాబాద్ పోలీసులు




బషీరాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్24)ః రాత్రి వేళ బైకుపై డబ్బుల మూటతో వెళుతున్న వ్యక్తిని పోలీసు లు పక్క సమాచారంతో పట్టుకున్నారు. బ్యాగులో దాచిన భారీ మొత్తం నగదును సీజ్ చేశారు. ఈ సంఘటన బషీరాబాద్ మండల పరిధిలో గురువా రం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా సరిహద్దు ప్రాంతమైన బషీరాబాద్ పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలో బైకుపై వెళుతున్న వ్యక్తి వద్ద నుంచి సోదాలు చేశారు. అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా రూ. 500ల నోట్లతో కూడిన కట్టలు లభ్యమయ్యాయి. బషీరాబాద్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ డబ్బులను లెక్కించారు. ఇందులో సుమారు రూ. 44,84,500 నగదు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే వ్యక్తిని పోలీస్టేషన్‌కు తరలించారు. తరలిస్తున్న డబ్బును సీజ్ చేస్తున్నట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. మరోవైపు డబ్బులు పెద్ద మొత్తంలో లభిస్తే కొంత వరకే చూపించారని పుకార్లు వినిపించాయి. ఇదిలా ఉండగా వ్యక్తి మాత్రం డబ్బులకు సంబంధించిన వివరాలను పోలీసులకు తెలియజేసినట్లు సమాచారం. ఓ ప్లాట్ కొనుగోలుకు సంబంధించి లావాదేవిలు జరిగాయని, అందుకు సంబంధించి జరిగిన అంగీకార పత్రాలు సైతం ఉన్నట్లు చూపించారని తెలిసింది.

## భారీగా బిజెపిలోకి చేరికలు

### స్పీడు పెంచిన కమలం...





మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తోక ల శ్రీనివాస్ రెడ్డి జోరుగా ప్రచారం స్పీడు పెంచారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. బుద్దేలు నుండి దాదాపు 100 మంది వరకు కషాయ కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ పేదల కోసం పనిచేసే పార్టీ అని ప్రతి ఒక్కరు బిజెపి కమలం పువ్వుకు ఓటు వేసి గెలిపించాలని కొరారు. పలు కాలనీలలోని అపార్టు మెంటు వాసులతో మాట్లాడి కాలనీ సమస్యలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ప్రతి చిన్న సమస్యను విని పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం అత్తాపూర్‌లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లిలో బీఆర్ఎస్ ప్రచారం



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 24) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ భారీ విజయం సాధించడం ఖాయమని వట్టినాగులపల్లి మాజీ వార్డు సభ్యులు బ్యాగరి విష్ణు అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రకాష్‌గౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాగరి విష్ణు మాట్లాడుతూ.. ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేపట్టిన అభివృద్ధికి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని గెలిపించడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్‌యస్ గ్రాఫ్ కంటే, కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగింది

- గెలిచది కాంగ్రెస్ ప్రభూత్వం : యాదవరెడ్డి.
- బిఆర్‌యస్‌ను ప్రజలు నమ్మరు.
- కల్లిబొల్లిమాటలో 10 ఎండ్ల పాలన.

మర్పల్లి మేజర్‌న్యూస్( నవంబర్24)రోజు రోజుకు బిఆర్‌యస్ గ్రాఫ్‌పడి పోతుందని కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగి పోతుందని వచ్చేన్నికలలో కాంగ్రెస్ పూర్థి మెజార్టీతో విజయంసాధిస్తుందనిఎమ్మేల్సీ యాదవరెడ్డి, ప్రసాద్‌కుమార్ తనయ అనన్యచేతన్ పేర్కోన్నారు.మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామంలోశక్రవారం ఎన్నికలల ప్రచారంలో భాగంగాఎమ్మేల్సీ యాదవరెడ్డి,అనన్య,గ్రంథాలయ మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి, బ్లాక్-2 అద్యక్షుడు కృష్ణారెడ్డి,పార్టీ అద్యక్షుడు రవందర్,పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ టి.సురేశ్,ఎంపిటీసిలు స్వప్న,మహేష్,సుభాష్‌యాదవ్ తదితరులు పాల్గోని ప్రసంగించారు.బిఆర్‌యస్ కుటుంబం కళ్ళి,బొళ్ళి మటలు ,ఘూరడి వద్యలతో 10 ఎండ్లు పరిపాలించి ధనిక రాష్టాన్ని అప్పుల,రాష్ట్రంగా తాగు బోతుల రాష్ట్రంగా మార్చారని వారు దుయ్యబట్టారు.ఇక వారి ఝూట మాటలను ఎవ్వరు నమ్మ రని రోజురోజుకు వారి గ్రాఫ్ పడిపోతుందనికాంగ్రెస్ గ్రాఫ్





పెరుగుందని వచ్చేది కాంగ్రెస్ ప్రభూత్వమని వారు ధీమావ్యక్తం చేశారు ఏగ్రామానికి కాంగ్రెస్ అభ్యర్తులు వెళిలతె ఆగ్రామంలోప్రజలు నీరాజానా లు అందిస్తూన్నారని ప్రజలు ఇక ఝూటమాటలను నమ్మెస్థితిలో లేరని వారన్నా రు. ఈనెల 30నజరిగే ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేసి భారి మెజార్టీతో ప్రసాద్‌కుమార్‌ను గెలిపించుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులకార్యకర్తలు పాల్గోన్నారు.

# రిజర్వ్‌లో ఉన్న బ్యాలట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ల వివి పాట్‌లు, సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి

★ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రిజర్వ్‌లో ఉన్న బ్యాలట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ కట్టు దిట్టంగా పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, గుర్తిపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వ్ బ్యాలట్ యూనిట్లు,47 కంట్రోల్ యూనిట్లు,155, వి వి పాట్ లు,20, సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ గౌతమ్,మాట్లాడుతూ... వాస్తవానికి ఇప్పటికే అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈవీఎంల తరలింపు పూర్తయ్యింది. అయితే పోలింగ్ సందర్భంగా సాంకేతిక సమస్యలు తలెత్తినా కూడా ఓటింగ్ కు అంతరాయం ఏర్పడకూడదనే ఉద్దేశ్యంతో అదనపు బ్యాలట్ యూనిట్ కంట్రోల్ యూనిట్లను కేటాయించడం జరుగుతోంద ని ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా రిజర్వ్ లో వున్నా బ్యాలట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ల, వి వి పాట్ లు, ర్యాండమై



జేషన్ ప్రక్రియ గుర్తిపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా చేపట్టినట్లు తెలిపారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గానికి బ్యాలట్ యూనిట్లు, 15, కంట్రోల్ యూనిట్లు,30, మల్కజిగిరి అసెంబ్లీ నియోజక వర్గానికి బ్యాలట్ యూనిట్లు,10, కంట్రోల్ యూనిట్లు, 30, వి వి పాట్ లు, 10, కూకట్ పల్లి, అసెంబ్లీ నియోజకవర్గానికి బ్యాలట్ యూనిట్లు,10, కంట్రోల్ యూనిట్లు, 30, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి బ్యాలట్ యూనిట్లు,02 కంట్రోల్ యూనిట్లు 35, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గానికి బ్యాలట్ యూనిట్లు,10, కంట్రోల్ యూనిట్లు 30, వి వి పాట్ లు, 10, ర్యాండమైజేషన్ ప్రక్రియతో కేటాయించా మని అన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా ఏ ఈవిఎం యంత్రం ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో వెళ్తుందో ఆన్ లైన్ ఎన్నికల కమిషన్ రూపొందించిన సాఫ్ట్ వేర్ మాత్రమే నిర్దేశిస్తుందని, ఎట్టి పరిస్థితుల్లో ఈవీఎం యంత్రాన్ని ఇతరులు కంట్రోల్ చేయడం కుదరదని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అన్నీ వర్గాల సంక్షేమం

### కర్నాటక రాష్ట్ర హుబ్లీ ఎమ్మెల్యే ప్రసాద్ అబ్బయ్య



కొడంగల్‌లో మైనారిటీ సోదరులతో హుబ్లీ ఎమ్మెల్యే ప్రసాద్ అబ్బయ్య

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 24): కాంగ్రెస్ పార్టీతోనే అన్నీ వర్గాల సంక్షేమం జరుగుతుందని కర్నాటక రాష్ట్రం హుబ్లీ ఎమ్మెల్యే ప్రసాద్ అబ్బయ్య అన్నారు. శుక్రవారం కొడంగల్‌లో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కొడంగల్ పట్టణంలోని జామే మస్జీద్ దగ్గర మైనారిటీ సోదరులను కలిసి కాంగ్రెస్ హాయంలో జరిగిన అభివృద్ధి, పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. బీఆర్ఎస్ మోసపూరిత మాటలను నమ్మరాదని, ఈ సారి ఎన్నికల్లో కొడంగల్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవంత్‌రెడ్డిని చేయి గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాల ని కోరారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిక్లరేషన్‌ను ప్రకటించడం జరిగిందని, పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా స్థానిక గాంధీనగర్‌లో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ గ్యారంటిల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సోదరుడు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు నయీం, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటెయండి... అభివృద్ధి, సంక్షేమం పొందండి

★ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుభాష్‌యాదవ్



ఇంటింటికి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు.

మర్పల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్24)ఃవచ్చేది కాంగ్రెస్ ప్రభూత్వమని కాంగ్రెస్ హాయంలో ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఆరు గ్యారంటిలతో ప్రతి కుటుంబం అభివృద్దిని సాధిస్తుందని హస్తంగుర్తుకు ఓటువేసి ప్రసాద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి.సుభాష్‌యాదవ్ పేర్కోన్నారు.మర్పల్లి మండల కేంధ్రంలో శుక్రవారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... బిఆర్‌యస్ చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలకు ప్రజలు విసగి పోయారని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు.కాంగ్రెస్ గెలువగానే 6 గ్యారంటీలతో పాటు ఏక కాలంలో 2లక్షల రుణమాఫి,ప్రతి నెల మహిళల ఖాతలో 2500 వేలు,500లకే గ్యాస్,ఉచిత ప్రయాణం మొదలగు పథకాలు పేద ప్రజలకు ఉపయేగకరంగా ఉన్నాయని తెలిపారు.ఈనెల 30న జరిగే ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎం.రామేశ్వర్, దివాకర్,శేఖర్‌యాదవ్,రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని ఓడించండి!

- లౌకిక, ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలి
- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

దోమ,మేజర్‌న్యూస్ (నవంబర్ 24)ః మతోన్మాద బిజెపిని ఓడించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య మాట్లాడుతూ...పరిగి నియోజకవర్గం ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారు. అన్ని పార్టీల నాయకులు ఎన్నికల సందర్భంగా ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. పాలకులు ప్రజల కీలక సమస్యలు పరిష్కరించకుండా దాటావేస్తున్నారని అన్నా రు. దోమ మండలంలో సిపిఎం నిరంతరం ప్రజా తరుపున ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు, కార్మిక వర్గానికి, రైతులకు, విద్యార్థులకు అండగా ఉందన్నారు. పరిగి నియోజకవర్గంలో పోటీ చేస్తున్న బిజెపి మతోన్మాదం పార్టీని తిరస్కరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సిపిఎం ఆధ్వర్యంలో దోమ మండలం లో ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని,సాగుభూమి సమస్యలు, ధరణి వంటి,రైతుల, మహిళాల, వికలాంగుల,నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాడానికి కృషి చేస్తారో,అలాంటి సామాజిక శక్తులను, పోరాటాలను బలపరుస్తారో అటువంటి లౌకిక శక్తులకు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం మద్దతు ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఎహ్.సత్తయ్య, రఘురామ్, లాలప్ప ,శివ, రాంచెంద్రయ్య, లాలప్ప, రమేష్, సాయిబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



బొంరాస్‌పేట్‌లో ప్రారంభించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్, (నవంబరు 24): మండల కేంద్రం బొంరాస్‌పేట్‌లో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.సీసీ యాదయ్య, రాంచందర్, గ్రామ సంఘం అధ్యక్షురలు అంబుజ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్ర మంలో రాధమ్మ, వెంకటమ్మ, నాగమ్మ, వీఓఏ వెంకటయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ధారూర్ నాయకులు

★కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద కుమార్ గెలుపుకు కృషి చేస్తామని హమీ



కాంగ్రెస్‌లో చేరుతున్న ధారూర్ బీఆర్ఎస్ నాయకులు.

ధారూర్,మేజర్‌న్యూస్(నవంబర్24)ఃధారూర్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ వార్డు మెంబర్ శ్రీనివాస్, ఈఎస్‌సీ మాజీ చైర్మన్ గోరయ్య, బిఆర్ఎస్ నాయకుడు వీలేందర్‌లు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ అభ్యర్థి,మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రసాద్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కరోనా కంటే డేంజర్



**-కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే 50ఏళ్లు వెనక్కి పోతాం**
**-రైతులకు 3గంటలే కరెంట్ చాలంటున్న రేవంత్‌రెడ్డి**
**-ఎన్నికల ముందు అడ్డగోలు హామీలతో కాంగ్రెస్, బీజేపీ**
**-కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవు**
**-బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య**



చేవెళ్ల(షాబాద్), మేజర్‌న్యూస్ (నవంబర్ 24) : కాంగ్రెస్ కరోనా కంటే డేంజర్ అని, కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా మండలంలోని నరేడ్లగూడెం, కుమ్మరిగూడెం, సంకేపల్లిగూడ, పొలారం, సీతారాంపూర్, పోతుగల్, లక్ష్మారావుగూడెం, తిమ్మారెడ్డిగూడ, ఏట్ల ఎర్రవల్లి, మక్తగూడెం, రేగడిదోస్వాడ, తిర్మలాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున్న తరలివచ్చారు. మహిళలు మంగళహారతులు పట్టి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య మాట్లాడుతూ.... కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటేస్తే రాష్ట్రం 50ఏళ్లు వెనక్కి పోతుందన్నారు. కర్నాటక ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ఒక హామీలు అమలు చేయకపోవడంతో కర్నాటక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తెలంగాణ ప్రజలకు ఆ గోస రావద్దన్నారు.కాంగ్రెస్ కరోనా వైరస్ కంటే ప్రమాధకరమని, ఆ పార్టీకి ఓటేస్తే కష్టాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీని దరిదాపుల్లోకి రానివ్వద్దని సూచించారు. కాంగ్రెస్ స్కాముల పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ 70ఏళ్లుగా అధికారంలో ఉండి పేదలకు మాయమాటలు చెప్పి రాజబోగాలు అనుభావించారే తప్పా ప్రజలకు ఎలాంటి మేలు చేకూర్చలేదని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఎన్నికల ముందు మాత్రమే ప్రజల ముందుకు వచ్చి అడ్డగోలి హామీలు ఇస్తూ మోసగించడమే వారి లక్ష్యమన్నారు. గత పాలకులు షూరిటీ ఉన్న వారికే ప్రభుత్వ రుణాలు అందించే వారని ఏ కొందరికో ప్రభుత్వ పథకాలు దక్కేవన్నారు. అలాంటిది తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి షరతులు లేకుండానే అర్హులకు రుణాలు అందించడమే కాకుండా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎవరు ఏ రంగంలో స్థిరపడాలనుకుంటే వారికి సీఎం కేసీఆర్ అలాంటి అవకాశం కల్పించారన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలంతా కేసీఆర్‌కు బాసటగా నిలిచారని,రాబోయే ఎన్నికల్లోనూ మరోసారి అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళిత వర్గాల అభ్యున్నతి కోసం



దళితబంధు లాంటి పథకం అమలు చేసి అభివృద్ధి పరిచారన్నారు. ప్రభుత్వం మంచి పథకాలు అమలు చేస్తుంటే ప్రోత్సాహించాల్సిందిపోయి తమ స్వలాభం కోసం లేనిపోని పసలేని విమర్శలు చేయడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. మరోవైపు ఇల్లు లేని వారి కోసం గృహలక్ష్మి పథకం ద్వారా ఇళ్లు కట్టిస్తున్నామన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించాలనుకుంటే అది ఎవరి వల్ల కాదన్నారు. రైతులకు అవసరమైన విద్యుత్, నీళ్లు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఇదే విషయం గ్రామాల్లో ఏ ఒక్కరిని అడిగినా చెబుతారన్నారు. రోడ్డు వేసి గ్రామాలను అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఘంటాపథంగా చెబుతారన్నారు. కాంగ్రెస్ నేతలు కేవలం పదవుల కోసం పాకులాడుతున్నారని, ప్రజాక్షేమాన్ని కాదన్నారు. 50ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తామంటే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు. వాస్తవాలు చెప్పే వారి మాటలు మాత్రమే ప్రజలు విశ్వసిస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని గ్రామస్థులను కోరారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, సీనియర్ నాయకులు దేశమల్ల ఆంజనేయులు, పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి శ్రీరాంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు గోపాల్‌నాయక్, ఎంపీటీసీ మధుకర్‌రెడ్డి, సర్పంచులు అర్చనసుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్, నర్సింహ్మారెడ్డి, కవిత, జయమ్మ, సుదర్శన్, పుష్పమ్మ, జంగయ్య, కృష్ణగౌడ్, లింగం, శ్రీనివాస్‌గౌడ్, పోనమోని కేతనరమేష్‌యాదవ్, కుమ్మరి దర్శన్, పాండురంగారెడ్డి, అనితశ్రీనివాస్‌గౌడ్, రాములు, పీఏసీఎస్ డైరెక్టర్లు నర్సింలు, రాజశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, దర్శన్, నాయకులు రాజేందర్‌రెడ్డి, రమేష్‌యాదవ్, యాదయ్య, పాండు, చంద్రశేఖర్‌గుప్తా, ప్రతాప్‌రెడ్డి, శివకుమార్, రామస్వామి తదితరులు ఉన్నారు.

## మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి

**-కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలుపిస్తాం**
**-బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి**
**-ఎమ్మెల్యే సతీమణి, జడ్పీటీసీ కాలె జయమ్మ**

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 24) : కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య సతీమణి, నవాబుపేట్ జడ్పీటీసీ కాలె జయమ్మ అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు మద్దతుగా శుక్రవారం మండల పరిధిలోని చేవెళ్ల, కందవాడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తుందని మండిపడ్డారు. యువత భవిష్యత్తు బీఆర్ఎస్‌తోనే ఉందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ఊరురా, గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య గెలుపును ఎవరు అపలేరని తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీలు మాలతీకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, వెంకటేషంగుప్తా, మల్లారెడ్డి, లావణ్యశంకర్, ఎంపీటీసీలు రవీందర్‌రెడ్డి,



మాజీ సర్పంచులు జంగారెడ్డి, ఊరడి నర్సింలు, నాయకులు రమణారెడ్డి, బ్యాగరి నర్సింలు, మద్దెల చింటూ, బాలాజీ, మాల సత్తయ్య, చాకలి ప్రశాంత్, దండు సత్తి, పొట్ట దయాకర్, రాఘవేందర్‌రెడ్డి, భాస్కర్ తదితరులు ఉన్నారు.



తుమ్మలూరు గ్రామ ప్రజలు కేఎల్ఆర్‌కు ఘన స్వాగతం పలికారు





బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 24); మహేశ్వరం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి కి తుమ్మలూరు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల  ప్రచారం లో భాగంగా కె ఎల్ ఆర్ మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ..కే సి ఆర్ చేసిన మోసం గురించి చెప్పి  కాంగ్రెస్ పార్టీ లో ఉన్నా హామిలు వివరించారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని పథకాలు ప్రతి ఇంటికి అందచేస్తామని అని చెప్పడం జరిగిందన్నారు.  ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు  నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 24) : షాద్‌నగర్ మున్సిపాలిటీ సోలీపూర్ చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి ఆలయంలో అయ్యప్ప భక్తులకు స్నేహ మిత్రబృందం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. నియమనిష్టలతో పూజలు చేసే అయ్యప్ప భక్తులకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పినపాక ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త పాతూరి వెంకట్రావు, నక్కల వెంకటేష్‌గౌడ్, మలినేని సాంబశివరావు, మాచవరం అశోక్‌కుమార్‌గౌడ్, రమేష్‌స్వామి, బబ్లు, బాల్‌రెడ్డి, రాజు, శంకర్, శేఖరప్ప, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో అందేలా శ్రీరాములు విజయం ఖాయం

**ఇంటింటి ప్రచారంలో మామిడిపల్లి బిజెపి నాయకులు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్24):మహేశ్వరంలో భాజపా ఎమ్మెల్యే అభ్యర్థి అందేలా శ్రీరాములు యాదవ్ విజయం ఖాయమని అన్నారు ఓబిసి మోర్చా బిఎంసి అధ్యక్షులు పేరామోని నరేష్ యాదవ్. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం భాజపా ఎమ్మెల్యే అభ్యర్థి అందేలా శ్రీరాములు యాదవ్ కు మద్దతుగా మామిడిపల్లి గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నరేష్ యాదవ్ మాట్లాడుతూ. మహేశ్వరంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అందేలా శ్రీరాములు కు ప్రజలలో విశేష స్పందన లభించిందని,ఎలాగైనా ఈసారి మహేశ్వరంలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అందేలా శ్రీరాములు యాదవ్ నీ భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి మైనారిటీ నాయకుడు ఎండి నయీమ్, బిజెపి, బిజెవైఎం నాయకులు, యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.

# గర్వంగా ఉంది కాంగ్రెస్ కండువతో...

- యాద్గార్ పల్లి ఉపసర్పంచ్ మల్లేష్ యాదవ్
- మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః అమరుల త్యాగాలను గుర్తించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుంటే ఎంతో గర్వంగా ఉందని యాద్గార్ పల్లి ఉపసర్పంచ్ తర్రె మల్లేష్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కి చెందిన యాద్గార్ పల్లి ఉప సర్పంచ్, ముగ్గురు వార్డు సభ్యులు శోభ సుధాకర్, ఈగ మౌనిక నాగేష్ ముదిరాజ్, ఈగ రజిత బాలకృష్ణ ముదిరాజ్, ఉద్యమకారుడు నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కుతాడి బాబులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ గడీలో బానిసైయిందని వాపోయారు. ప్రజాప్రతినిధులు గా, ఉద్యమకారులుగా గులాబీ జెండకింద పనిచేసిన మంత్రి మల్లారెడ్డి నుండి నిత్యం అవమనలేన్నని ఆవేదన వ్యక్తంచేశారు. ఇక ఆ పార్టీలో ఉండలేక ఆ బానిసత్వం నుండి విముక్తి పొందేందుకు ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలియజేశారు. ఈ మేరకు కార్యక్రమంలో బొడ్డుపల్ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కందాడి అంజి రెడ్డి, కీసర మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోల కృష్ణ యాదవ్, కీసర ఉపసర్పంచ్ లక్ష్మణ్ శర్మ అంకిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ మహేష్ ముదిరాజ్, రాంపల్లి దాయర ఉపసర్పంచ్ రాము, గోధుమ కుంట ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, యాదగిరి పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు హరి బాబు, మల్లేష్ యాదవ్, నారాయణ, పెంటయ్య, యూత్ ప్రెసిడెంట్ కిషోర్ గౌడ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అధికారంలోకి రాగానే

# అవినీతి పరులను జైలు పంపుతాం

- తెలంగాణ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చి – పేపర్ లీకేజీ చేసింది
- దళితులకు మూడు ఎకరాలు ఇస్తానని – ఏ ఒక్కరికి ఇవ్వలేదు
- సుదర్శన్ రెడ్డి గెలిచినా ప్రజా సేవకే నిమగ్నమౌతాడు
- కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
- భారత రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్
- బీఆరెస్ – కాంగ్రెస్ ఒక్కటే
- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి



కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః తెలంగాణలో భాజపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అవినీతికి పాల్పడిన వారిని జైలుకు పంపిస్తామని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. శాసనసభ ఎన్నికలప్రచారంలో భాగంగా శుక్రవారంమేడ్చల్ నియోజక వర్గం కీసర మండలంరాంపల్లిలో భాజపా నిర్వహించినవిజయ సంకల్ప సభకు భారత రక్షణ మంత్రిరాజ్ నాథ్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈసారి తెలంగాణలో భాజపా ప్రభుత్వాన్ని నెలకొల్పుతాం. పదేళ్లలో సీఎంకేసీఆర్ ప్రజలకు అనేకహామిలిచ్చి.. ఏ ఒక్కటీనెరవేర్చలేదని అన్నారు. 27 ఏళ్లుగా గుజరాత్ ను దేశంలోనే ఒకమోడల్గా అభివృద్ధి చేశాం. తెలంగాణలో ఎందుకు అభివృద్ధి చేయలేదని కేసీఆర్ను ప్రశ్నిస్తున్నానని అన్నారు. బిఅరెస్ ప్రభుత్వం, కేసీఆర్కుటుంబం అవినీతిలోకూరుకుపోయింది. భాజపాఅధికారం లోకి రాగానే కుటుంబ పాలనకు వ్యతిరేకంగాపని చేస్తుందన్నారు. వాజ్ పేయి నుంచిమోదీ వరకు భాజపా ప్రభుత్వాలు,నాయకులపై ఒక్క అవినీతి మచ్చలేదు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన భారాస ప్రభుత్వం..మోసం చేసి పేపర్ లీకేజీలు చేసింది. దళితులకు మూడుఎకరాల భూమి ఇస్తామని ఏ ఒక్క దళితుడికి ఇవ్వలేదు అని, రాజ్ నాథ్ సింగ్ విమర్శించారు. మేడ్చల్ భాజపా అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి పొడుగు తక్కువగా ఉన్న తనలో అగ్ని,ఆవేశం జోరుగా ఉన్నాయని,అతను ఎక్కడ ఎమ్మెల్యేగా గెలిచిన ప్రజా సేవలోనే నిమగ్నమౌతాడాని పేర్కొన్నారు.ఇక్కడి ప్రభుత్వం ప్రతి పథకం లో అవినీతే కనిపిస్తుందని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ – బీఆరేస్ ఒక్కటే: ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...బీఆరెస్కాంగ్రెస్ ఒక్కటే నన్నారు.మంత్రి మల్లా రెడ్డి కబ్జాలకు అంతే లేదని పేర్కొన్నారు.మేడ్చల్ నియోజక వర్గంలో నిశ్శబ్దంగా ఓటింగ్ జరుగుతుందని,తాను చేసిన సేవలు తనని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రూరల్ అధ్యక్షుడు పటోళ్ల విక్రం రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి,మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్ది మోహన్ రెడ్డి, బుద్ధి శ్రీనివాస్,విజయ్ కుమార్,జి. తిరుమల రెడ్డి,మహిళ అధ్యక్షురాలు కోళ్లపూడి విజయ లక్ష్మి, జిల్లా నాయకులు,అనుబంధ కమిటీల ప్రతినిధులు,కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు సభకు హాజరయ్యారు.

## తాండూరులో ముదిరాజ్ల సంక్షేమం కోసం

# నిరంతరం పాటుపడుతా

- బిఅర్ఎస్ పార్టీని తరిమి కొట్టే శక్తి మీ చేతుల్లో ఉంది
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి వెల్లడి
- ముదిరాజ్ల, ఆత్మీయ సమ్మేళనం ఫూల్ సక్సెస్



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః తాండూరు లో ముదిరాజ్ ల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని, వారి అభివద్ధికి కోసం ముందుకు సాగుత అని తాండూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణములో శుక్రవారం నాడు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన ముదిరాజ్ ల ఆత్మీయ సమ్మేళనం కు మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ జరిగిన ముదిరాజ్ల ఆత్మీయ సమ్మేళనంకు ఇంత పెద్ద సంఖ్యలో తరలి రావడం అభినందనీయం అని ఆయన అన్నారు. వారి అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందు ఉంటా అని అన్నారు. ప్రజలను మోసం చేసే బి అర్ ఎస్ పార్టీని తరిమి కొట్టాలని అయన కోరారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాయ మాటలు, బూటకపు హామీలతో కాలం గడుపుతున్నారు అని అన్నారు. ఇక్కడ ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. గతంలో తాండూరు ప్రజలు నమ్మి రోహిత్ రెడ్డికి ఓటు వేస్తే నట్టెట్టుగా ముంచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నీ గెలిపిస్తే అరు గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు దరాసింగ్, డాక్టర్ సంపత్ కుమార్, రాకేష్ మహారాజ్ ఉత్తమ చంద్, లొంక నర్సింహులు, వివిధ మండలాలకు చెందిన నేతలు పాల్గొన్నారు తాండూరులో ముదిరాజ్ల ఆత్మీయ సమ్మేళనం దద్దరిల్లి పోహింది పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఈ ప్రాంతం కిట కిట లాడిపోయింది.

## ఇంటింటి ప్రచారంలో వజ్రేశ్ యాదవ్ సతీమణి లక్ష్మి



బోడుప్పల్ మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ఆయన సతీమణి,బొడుప్పల్ మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మి యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.చేతి గుర్తుకి ఓటు వేసి వజ్రేశ్ యాదవ్ నీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సిమ్మా రెడ్డి, ఆసర్ల బీరప్ప, కొత్త కిషోర్ గౌడ్,సింగిరెడ్డి రాజు రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ – సిపిఐ పార్టీ ఇంటింటికి ప్రచారం



పీర్జాదిగూడ, మేజర్న్యూస్ (నవంబర్ 24)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అన్నారు. మేడిపల్లి మండల సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి రచ్చ కిషన్ సమక్షంలో వందలాది మందితో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ నాయకులు, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు.

## ప్రతి దళిత కుటుంబానికి

# దళిత బందు వర్తింపజెస్తా..

- ఒకటోనంబర్లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేయాలి
- కావాల్సినంత అభివృద్ధి చేసుకుందాం
- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. మెతుకు ఆనంద్



వికారాబాద్ రూరల్,మేజర్న్యూస్ (నవంబర్ 24)ః ప్రతి దళిత కుటుంబానికి దళిత బందు వర్తింపజెస్తానని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మద్గుల్ చిట్టెంపల్లి, గుడుపల్లి లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిషన్ భగరిథ ద్వారా ఇంటింటికి త్రాగు నీరు అందించడంలో విజయవంతం అయ్యామని, త్వరలో పాలమూరు రంగారెడ్డి ఇరిగేషన్తో సాగు నీరు త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు. తమ గెలిచిన రోజు నుండి ప్రజల మధ్యనే ఉన్నానని వికారాబాద్ నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి, తాండాకు తీరిగానని తెలిపారు. మీతో నేను కార్యక్రమంతో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడం జరిగిందని తెలిపారు. గత ఎన్నికల్లో ఎన్నికల తమని ఓటు వేసి ఆశీర్వదించారని మరోసారి కూడా ఓటు భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశిస్తున్నానని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాల్, నర్సిములు, పిఎసిఎస్ వైస్ చైర్మన్పాండు, పార్టీ నాయకులు, కార్యకర్తలుత దితరులు పాల్గొన్నారు.



# బిసి బిడ్డను ఆశీర్వదించండి...

**-సామాజిక మాధ్యమాల్లో పెయిడ్ ప్రమోషన్లతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నా బి.ఆర్.ఎస్, కాంగ్రెస్.**

**-తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే -దాయాగుణం కలిగిన నేత నోముల దయానంద్:బూర నర్సయ్య గౌడ్.**



అబ్దుల్లాపూర్ మెట్టు , మేజర్ న్యూస్ (నవంబర్ 24):ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలోని జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ, అబ్దుల్లాపూర్ మెట్, పిగ్లీపూర్, కొత్త గూడ క్రాస్ రోడ్, బాట సింగారం, జాఫర్ గూడ, మజీద్ పూర్, గుంతపల్లి, అనాజ్ పూర్, ధర్మన్నగూడ, గండి చెరువు, లష్కర్ గూడ, ఇనాంగూడ గ్రామాల్లో ఇంటింటికి బిజెపి నినాదంతో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా బూర నర్సయ్య మాట్లాడుతూ నకిలీ సర్వేలు, తప్పుడు ప్రచారాలలో బీఆర్ఎస్ కాంగ్రెస్ పోటీ పడుతున్నాయని, అబద్దాలతో, సామాజిక మాధ్యమాల్లో పెయిడ్ ప్రమోషన్లతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇటువంటి ప్రచారాలకు, అలవికాని పథకాల ప్రలోభాలకు ప్రజలు గురికావొద్దని తెలిపారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని అన్నారు. నోముల దయానంద్ గౌడ్ సౌమ్యుడు, గుణవంతుడు, దాయాగుణం కలిగిన నేత అని, ఇటువంటి నేతను గెలిపించుకోవడం మన కర్తవ్యం అని తెలిపారు. అనంతరం దయానంద్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా బిజెపి పుంజుకుందని, ప్రతి గ్రామంలో బిజెపికి బ్రహ్మ రథం పడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల నాయకులను, కార్యకర్తలను, క్యాడర్ ను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. ప్రతిరోజు పూర్తి స్థాయిలో బూత్ స్థాయి కార్యకర్తలతో కలిసి ప్రజల్లో ఉన్నామని, వారందరి ఆశీర్వాదం తనకు ఉందని అన్నారు. కాంగ్రెస్ బీఆరెస్ ల దనప్రవాహం బిజెపి గెలుపును ఆపలేదని అన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అబ్దుల్లాపూర్ మెట్టు మండలాధ్యక్షులు బండిగారి విష్ణు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో దీనావస్థలో ఉంటే, బీఆరెస్ పాలనలో ఇబ్రహీంపట్నం కనీస అభివృఎద్ధికి కూడా నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని, మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ఎవ్వరూ ఊహించని రీతిలో దయానంద్ గౌడ్ విజయం సాధిస్తుందన్నారు. మనమంతా బిజెపికి ఓటువేసి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, అర్జున్ రెడ్డి, జంగమయ్య గౌడ్,





పాపయ్య గౌడ్, బలిజగూడ సర్పంచ్ వీరాస్వామి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి, బొడిగె గోవర్ధన్, నల్లవెల్లి సర్పంచ్ డేరంగుల రాజు, నిట్టు శ్రీశైలం, యాదగిరి, మండల అధ్యక్షురాలు సురేఖ, మీనాక్షి, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్ సాయి, యువమోర్చా ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సోనియా త్యాగంతోనే తెలంగాణ వచ్చింది.

**•ఒక్కసారి కాంగ్రెస్‌కు అవకాశమివ్వండి •సోనియాకు రుణపడి ఉంటారు..**

**•భారాస, భాజపాలను నమ్మొద్ద...కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి విజయ్ కుమార్**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 24):ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చారని రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు విజయ్ కుమార్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మైలార్ దేవులపల్లి డివిజన్ ఆపో్క కాలనీ,ఆదర్శ కాలనీ, భవాని ఋషి నగర్,గణేష్ నగర్ తదితర బస్తీలలో పీసీసీ ఓబీసీ సెల్ మాజీ కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు పంచుతూ ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు.కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా కస్తూరి నరేందర్ ముదిరాజ్ ను గెలిపించాలని ఓటర్లను అన్యర్దినీచారు. అంతకుముందు గణేష్ నగర్ లో ఆయన పీసీసీ ఓబీసీ సెల్ మాజీ కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి కెసిఆర్ ప్రభుత్వం పై విరుచుక పడ్డారు.ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం ఉంటుందన్నారు.ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలంతా రుణపడి ఉండాలని తెలిపారు.ఈ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్ ను నిర్ణయించే ఎన్నికలని, ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాత్ర ఉందని ఆరోపించారు. సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చినా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో భారాస ప్రభుత్వం విఫల మైందన్నారు. భాజపా, భారాస, ఎంఐఎం పార్టీలు ఒక్కటేనని, ఓట్ల చీలికకు ప్రయత్ని స్తున్నాయన్నారు.అధిష్ఠానం తనకు పరిశీలకుడిగా ప్రత్యేక బాధ్యతలిచ్చిందన్నారు.సీఎం కేసీఆర్ హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు.కర్ణాటక మాదిరిగా తెలంగాణలో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలోని భారాస పార్టీలు ప్రజలను మోసం చేశాయని,ఈ సారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ ను గెలిపించాలని సూచించారు. ★ భారాస, భాజపాలను నమ్మొద్ద...కాంగ్రెస్



పార్టీని ఆదరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని..ఈ నెల 30వ తేదీన ఓటుతో తమ పార్టీకి అభయ హస్తాన్ని అందిస్తారని పీసీసీ ఓబీసీ సెల్ మాజీ కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నా.కాంగ్రెస్,భాజపా రెండూ ఒక్కటేనని విమర్శించారు.రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్‌ను కోరుకుంటున్నారన్నారు.తొమ్మిదేళ్లు భారాస అధికారంలో ఉన్నా, రాష్ట్రానికి చేసింది ఏమిలేదన్నారు.ఈ సమావేశంలో బొబ్బిలి కరుణాకర్, మహమ్మద్ ఖాదర్ ,మహేష్ గౌడ్, నిహాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటుతో కేసీఆర్‌కు గుణపాఠం చెప్పాలి

**కాంగ్రెస్ ప్రభంజనాన్ని చూసి ప్రకాష్ గౌడ్ కుభయం పట్టుకుంది..బొక్క ప్రభాకర్ రెడ్డి**





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 24):కాంగ్రెస్ సునామిలో కారు కొట్టుకుపోవడం ఖాయమని రాజేం ద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాజేంద్రనగర్ డివిజన్ బస్తీలో ఉప్పర్ పల్లి,ఎర్రబోడ,ఏజీ కాలనీ తదితర కాలనీలలో గడపగడపకు వెళ్లి గ్యారెంటీ కార్డులు పంచుతూ ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు.కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా కస్తూరి నరేందర్ ముదిరాజ్ ను గెలిపించాలని ఓటర్లను అన్యర్దినీచారు.ఈ సందర్భంగా బొక్క ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...భారాస ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు.కాంగ్రెస్ ప్రభంజనాన్ని చూసి కేసీఆర్ భయపడుతున్నారని అందుకే పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి గెలిచేది లేదని.. సీఎం అయ్యేది లేదని విమర్శిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో పాటు మ్యానిఫెస్టోలో ప్రకటించిన 6 పథకాలకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్‌కు జై కొడుతున్నారని కచ్చితంగా 90 నుంచి 100 సీట్లలో గెలవబోతుందన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతామన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు రూ.500 లకు గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు సర్వీసు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ యువతకు రూ.4వేల నిరుద్యోగ భృతి అందజేస్తున్నట్లు వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.పదేళ్ల కాలంలో భారాస ప్రజల కోసం చేసిందేమీ లేదన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు రాని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఓట్ల కోసం మరోసారి వస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉద్యోగ కల్పనకే మొదటి ప్రాధాన్యం అన్నారు.ప్రభుత్వ భూములను భారాస సర్కారు అమ్ముకుందని ఆరోపిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కోరని బాల్ రాజ్ ,రమేష్ ముదిరాజ్, జిగురు సాయికిరణ్, పుస్తకాల నర్సింగ్ రావు,సామ మహేందర్, పాశం రాజు, సాయికిరణ్ రెడ్డి, నిఖిల్, బబ్లు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకుని కానిస్టేబుల్ ఆత్మహత్య....



మొయినాబాద్ మేజర్ న్యూస్ : సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మొయి నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది పోలీసులు మృఎతుడి తల్లి స్వరూప తెలిపిన వివరాల ప్రకారం కాటం రాకేష్( 30) తండ్రి కాటం అశోక్ యాదవ్(లెట్ ) నివాసం హనుమాన్ టెంపుల్ దగ్గర కర్మన్ఘాట్ హైదరాబాద్ కాటం రాకేష్ సైబరాబాద్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నాడు అయితే ఆరు నెలలుగా అతని ఆరోగ్య పరిస్థితి బాగా లేనందున చికిత్స నిమిత్తం ఉద్యోగానికి వెళ్లకుండా ఆస్పత్రికి వెళుతూ చికిత్స పొందుతున్నాడు అయితే మొయినాబాద్ మండల్ స్టార్ కాలనీలో నివాసముంటున్న స్వరూప అక్క కూతురు సునీత ఇంటికి తల్లి కొడుకు ఈనెల 22వ తేదీన వచ్చి రాకేష్ ఆరోగ్య సమస్య విషమై ఎక్కడ చూపిస్తే బాగవుతుందని గురువారం రాత్ర అందాజా ఒకటి గంటల సమయం వరకు అందరూ కూర్చొని మాట్లాడారు శుక్రవారం ఉదయం లేచి రాకేష్ నిద్రిస్తున్న గదిలోకి వెళ్లి చూడగానే సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకొని మృఎతి చెందినట్లు ఆమె తెలిపారు తన కొడుకు మరణం వెనుక ఎటువంటి అనుమానాలు లేవని మృఎతుడి తల్లి తెలిపింది మృఎతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రతి దళితునికి ఒకేసారి దళితబంధు

# వికారాబాద్ నుండే ప్రారంభం

- పంచాలింగాల్ గ్రామానికి నెలకొసారి వస్తా
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి డా.మెతకు ఆనంద్.

మర్పల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్24):వికారాబాద్ నియోజకవర్గంలోని దళితులందరికి ఒకే సారి దళిత బంధు ఇస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని,కావున దళిత ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి డా.మెతుకు ఆనంద్ తెలిపారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన మండలంలోని పంచలింగాల్ గ్రామంలోఎన్నికల ప్రచారాన్ని నిర్వహించా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి దళితుడు ధనవంతుడు కావాలని ఇక్క డి నుండే దళిత బందు ప్రారంభిస్తున్నట్లు సి.ఎం తెలిపినట్లు ఆనంద్ పేర్కోన్నారు. పంచలింగాల్ గ్రామానికి ప్రతి నెల వస్తాననీ ఎవ్వరికి బయపడాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు,తదితరులు పాల్గోన్నారు.

# రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ మైనారిటీ నాయకులు



ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ మైనారిటీ నాయకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 24): కొడంగల్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవంత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం కాంగ్రెస్ మైనారిటీ సెల్ మండల ఉపాధ్యక్షుడు సయ్యద్ హమీద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు స్థానిక ఇబ్రహిం మస్జీద్ దగ్గర ముస్లిం సోదరులను కలిసి కాంగ్రెస్ 6 గ్యారంటిలను వివరించారు. పార్టీ ప్రకటించిన హామీలు అధికారంలోకి వచ్చాక అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆసిఫ్‌ఖాన్, హబీబ్, కలీం, వాహెద్, జావీద్ పాల్గొన్నారు.

తాండూరులో అంగ రంగ వైభవంగా

# ప్రారంభమైన వినాయక కన్వెన్షన్

★ హాజరైన మంత్రి పట్నం, ఎమ్మెల్యే పైలెట్



పూజ కార్యక్రమంకు వచ్చిన మంత్రి పట్నం, ఎమ్మెల్యే పైలెట్

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 24): తాండూరు పట్టణంలోని పాత కుంట, ఆదర్శ నగర్ లో కొత్తగా నిర్మించిన వినాయక కన్వెన్షన్ హాల్ ను శుక్రవారం నాడు అంగ రంగ వైభవంగా ప్రారంభించారు. ఈ వినాయక కన్వెన్షన్ హాల్ ప్రోపరేటర్ తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ ఎంతో సుందర వందంగా ఆధునిక పద్దతిలో నిర్మించారు. ఈ పూజ కార్యక్రమంకు రాష్ట గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజ కార్యక్రమం సందర్భంగా ఈ ప్రాంతం అంతా ఉదయం నుంచి సాయంత్రం వరకు వచ్చి పోయే వారితో కిటకిటకిట లదిపోహింది. ఈ కార్యక్రమముకు తాండూరు టౌన్‌తో పాటు వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున నేతలు, ప్రజలు హాజరైనారు.

# అన్ని వర్గాలకు మోసం చేసిన బిఆర్ఎస్‌ను తరిమేద్దాం

- తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు రుణం తీర్చుకునే అవకాశం
- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేద్దాం:
- అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తాం
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుయాని మనోహర్ రెడ్డి



రోడ్డు షోలో మాట్లాడుతున్న మనోహర్ రెడ్డి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (నవంబర్ 24): సంపన్న వర్గాలకు మోసం చేసిన ఏకైక పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌ని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యాని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాండూర్ మండల పరిధిలోని కరణ్ కోట్, ఓగిపూర్,చిట్టి ఘనాపూర్, గౌతాపూర్, చింతామణి పట్నం, పర్వతాపూర్ గ్రామాలలో ప్రచా రం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్న ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటినుండి తెల్ల రేషన్ కార్డులు ఎన్ని ఇచ్చారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రచారంలో పాల్గొన్న నాయకులు

ఆ రుణం తీసుకునే అవకాశం మళ్ళీ వచ్చిందన్నారు. సోనియమ్మ ఇచ్చిన తెలంగాణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని చాన్స్ ఇవ్వాలని ప్రజలను కోరారు. తాండూరు ప్రాంతంలో పైలెట్ రోహిత్ రెడ్డి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని యంగ్ లీడర్ ను స్థాపించి తాండూరు నియోజకవర్గంలో ఉన్న కంపెనీలలో ఎంతమందికి ఉపాధి కల్పించాలని ప్రశ్నించారు. కేజీ నుండి పీజీ వరకు నాణ్యమైన విద్యానందిస్తామని పేరుకొంటు నిరుపేదలకు ఎక్కడ అవకాశం కల్పించారని డిమాండ్ చేశారు. నిరుద్యోగ వృద్ధి ఎక్కడ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి అవకాశం కల్పిస్తే చదువుకున్న విద్యార్థులు నిరుద్యోగులుగా మిగిలిపోతారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంబడే ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు రాష్ట్రంలో మెగా డీఎస్సీ వేస్తామని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక్క అవకాశం ఇచ్చి చూడండి తాండూరు రూపు రేఖలే మార్చి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జన్నే నాగప్ప, బి అవినాష్ రెడ్డి,భరత్ రెడ్డి,పిఎసిఎస్సి చైర్మన్ రవి గౌడ్ , చరణ్ బసప్ప రాజకుమార్, ఏఐటీయూసీ సీసీఐ కంపెనీ నాయకులు శరణప్ప, జర్నప్ప రాజ్ కుమార్, చిట్టి ఘనపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ఎంపీటీసీ భర్త వెంకటయ్య, రాజు, ప్రభాకర్, రామచంద్రారెడ్డి, వెంకటేష్ ప్రసాద్ శ్రీనివాస్, ప్రవీణ్, రాసున్నం మల్లారెడ్డి, కొంపల్లి మల్లేశం, రాజు, వడ్డే శ్రీనివాస్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల సరళిని పరిశీలించిన ... మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 24): శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమదాయంలో గ్రౌండ్ ఫ్లోర్ లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ల సరళిని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్, ఎన్నికల సాధారణ అబ్జర్వర్ ఎస్.కె.జైన్‌తో,కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మాట్లాడుతూ... పోస్టల్ బ్యాలెట్ సరళిని ఎలాంటి పొరపాట్లు చెయ్యోద్దని, ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఓటర్ కి గుర్తింపు కార్డు ఉండాలని అన్నారు .ఫారం 13ఏ, 13బి, 13సి లను సరిచూసుకోవాల ని, పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ గురించి, రాజకీయా పార్టీలకు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ముందే సమాచారం ఇచ్చామని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతీ ఉద్యోగి తన విలువైన ఓటు వినియోగించాలని ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, పోస్టల్ బ్యాలెట్ల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసామని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ఇతర జిల్లాల నియోజక వర్గం నుంచి వచ్చి మేడ్చల్ మల్కాజిగిరిలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకోవాలని, తెలియజేశారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కోవ డానికి వీలుగా



ఆయా నియోజకవర్గాలకు చెందిన ఫెలిటిటేషన్ కేంద్రాలు ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని, సిబ్బంది విధి గా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం లో పోస్టల్ బ్యాలెట్ల నోడల్ అధికారి వంశి మోహన్ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు కచ్చితంగా అమలు చేస్తాం

★ ఏఐసీసీ అధికార ప్రతినిధి శమా మహమ్మద్

పరిగి మేజర్ న్యూస్ (నవంబర్ 24): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఏఐసీసీ అధికార ప్రతినిధి శమా మహమ్మద్ అన్నారు. శుక్రవారం పెరిగి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టీ రామ్మోహన్ రెడ్డి నివాసంలో కే పిసిసి కార్యదర్శి గఫార్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాం మోహన్ రెడ్డి లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు... ఇచ్చిన మాట ప్రకారం కర్ణాటకలో ఏ విధంగా అయితే హామిలను అమలు చేశాము తెలంగాణలో కూడా అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను కూడా అదే విధంగా అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వస్తుందని మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. మహిళలకు రూ.2000, వంట గ్యాస్ సిలిండర్ రూ .500కు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆడపిల్ల పెళ్లి కానుకకు లక్ష అరవై వేల తో పాటు ఒక తుల బంగారం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు వంటి పథకాలను ప్రవేశ పెట్టబోతున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత కోసం 2 లక్షల ఉద్యోగులను భర్తీ చేస్తామన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. రైతులకు 15వేల పెట్టుబడి ఆర్థిక సహాయం అందిస్తామన్నారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏఐ సిసి అధికార ప్రతినిధి శమా మహ్మద్.

పంటలకు బీమా సదుపాయం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అందరు కూడా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఆమె కోరారు.

# మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

▶▶ మహేశ్వరంలో ఉన్న మైనార్టీలకు పెద్దపీట ▶▶ జల్ పలి షాహిన్ నగర్ లో ఇంటింటి ప్రచారంలో కేఎల్ఆర్





జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 24):మహేశ్వరంలో మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ షాహినగర్ లో శుక్రవారం జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు లక్ష్మారెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు.ఇప్పుడున్న బిఆర్ఎస్ ప్రభుత్వంతో మైనార్టీలకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. మహేశ్వరంలో స్థానికంగా ఉన్న మైనార్టీలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించలేదని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల కోసం ఎన్నో పథకాలు,ఇందిరమ్మ ఇల్లు కేటాయించారని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో గెలిచిన సబితమ్మ కారెక్కి షికారు కొడుతున్నారని, మహేశ్వరంలో ఈ ఎన్నికలలో సబితమ్మకు ముస్లిం మైనార్టీ ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు.ముస్లిం మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని అది ముస్లిం మైనార్టీ ప్రజలు గ్రహించాలని అన్నారు.ఎక్కడో ఉన్న నేను మహేశ్వరంలో మీకోసం వచ్చానని బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. రాబోయే ఎన్నికలలో మహేశ్వరంలో చేయి గుర్తుకు ఓటు వేసి మీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉన్న నాకు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మైనార్టీ నాయకుడు యూసుఫ్ ఖాదిరి,జల్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవగాహన రహితంతో మాట్లాడుతున్న తోకల శ్రీనివాస్ రెడ్డి

▶▶ రాజేంద్రనగర్ అభివృద్ధి టీఆర్ఎస్తోనే సాధ్యం.. ▶▶ రాజేంద్రనగర్లో నాలుగో సారి భారాస గెలుపు ఖాయంబీఆర్ఎస్ అధ్యక్షుడు టి.ప్రేమ్ గౌడ్





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 24):రాజేంద్రనగర్ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని మైలార్ దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు టి.ప్రేమ్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం డివిజన్ పరిధిలోని వియక్ నగర్ తదితర కాలనీలలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి టిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను నాలుగో సారి గెలిపించాలని ఓటర్లను అన్యర్థినీచారు.ఈ సందర్భంగా టి.ప్రేమ్ గౌడ్ మాట్లాడుతూ.. భారాస పార్టీ మూడోసారి తప్పకుండా అధికారంలోకి వస్తుందని, అమలు చేసిన సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని దీమా వ్యక్తం చేశారు.గత పాలనలో కరెంట్ కష్టాలు, వలసలు, పింఛను కోసం ఎదురు చూసే పరిస్థితి ఉండేదని, సీఎం కేసీఆర్ పాలనలో ఎంత మార్పు వచ్చిందో అర్థమవుతుందన్నారు. రైతులకు రైతుబంధును దశలవారీగా రూ.16 వేలు ఇవ్వడం జరుగుతుందని, కౌలు రైతులకు కేసీఆర్ బీమా ఇస్తున్నామన్నారు. సిలిండర్ ధరలు కేంద్ర ప్రభుత్వమే తగ్గించాలని, పెరగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని రూ.400లకే సిలిండర్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.గతంలో మైలార్ దేవులపల్లి డివిజన్ ఎన్నడు జరుగని అభివృద్ధి టీఆర్ఎస్ హయాంలోనే జరుగుతుందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనటువంటి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు చేస్తూ సీఎం కేసీఆర్ ఆదర్శంగా నిలిచారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను విమర్శిస్తున్నారని ప్రతిపక్షాలను ఎద్దేవా చేశారు.ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఏకైక పార్టీ టీఆర్ఎస్ మాత్రమేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో తోకల సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, జాంగిర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీ ఎం కేసీఆర్ హామీలు నీటి మీద రాతలే... అందెల



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 24); సీ ఎం కేసీఆర్ హామీలు నీటి మీద రాతలు అని అభివృద్ధి పనులను శిలాఫలకాళ్ళకే పరిమితం చేసిన త్రీ మంత్రి అని భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. శుక్రవారం నాడు బడంగ్ పేట్ శ్రీ నిలయం వరకు బైక్ ర్యాలీలో పాల్గొని ఆయన మాట్లాడారు.... మహేశ్వరం నియోజకవర్గ బడంగ్ పేట్ కార్పోరేషన్ లో ఉద్యోగ నగర్ కమాన్ నుంచి బడంగ్ పేట్ కాలనీ గాంధీనగర్ శ్రీ నిలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.... గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీల నీటిపై రాతలు లాంటివి, శిలాఫలకాలికే మంత్రి సబితా ఇంద్రారెడ్డి పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ కు 50 కోట్లు ఇస్తామని తుమ్మలూరులో హరితోత్సవం సాక్షిగా ప్రకటించిన సీఎం కేసీఆర్ ఎక్కడ ఎప్పుడు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంటి పన్నులు నల్ల బిల్లులు సగం తగిస్తామని హామీ ఇచ్చారని దళిత భూముల్లో భవనాలను నిర్మించి ఇంద్రారెడ్డి పేరు పెట్టారు. కానీ దళితులకు మాత్రం న్యాయం చేయలేదని దియబెట్టారు. ఎంతమందికి ఇచ్చారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాలని కనీసం రోడ్డు విస్తరణ ఎంత చేస్తారో చెప్పలేని దమ్ము లేని మంత్రి అని అందులో శ్రీరాములు యాదవ్ విమర్శించారు. ఈ సందర్భంగా బడంగ్ పేట్ భారతీయ జనతా పార్టీ బీ జే వై ఎం నాయకులు గజమాలతో సత్కరించి హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి కార్పొరేటర్లు అనిత ప్రభాకర్, రమాదేవి శ్రీనివాస్, సామా సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, ఏన్. యాదగిరి, బీ జే వై ఎం అధ్యక్షులు రాళ్ళ గూడెం రామకృష్ణారెడ్డి, చిత్రం శ్రీనివాస్, భాస్కర్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్లవెల్లి. మాల్ లో జోరుగా కొనసాగుతున్న కారు ప్రచారం

- మంచిరెడ్డి కిషన్ రెడ్డిని.. .భారీ మెజార్టీతో గెలిపించండి
- కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి
- జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య.
- రైతు కోఆర్డినేటర్. పాల కుర్ల లక్ష్మీపతి గౌడ్





యాచారం మేజర్ న్యూస్ ( నవంబర్ 24): మండల పరిధిలో నల్లవెల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం రైతు కోఆర్డినేటర్. పాలకూర్ల లక్ష్మీపతి గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. శుక్రవారం అనంతరం ఆయన మాట్లాడుతూ .. బిఆర్ఎస్ పరిపాలనలో సంక్షేమ పథకాలను ప్రజల దగ్గరికి వెళ్లి వివరించారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డితోని గ్రామాలు అభివృఎద్ధి జరిగిందన్నారు. మరొక్కసారి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని మరొక్కసారి ఆశీర్వదించి బారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి యాదయ్య గౌడ్. ఈదులకంటి శంకర్ గౌడ్. మాజీ సర్పంచ్ జిల్లా శోభ రాములు. గ్రామ పార్టీ అధ్యక్షుడు కాసాని రవి. రవి గౌడ్. సమ ద్. కూన శ్రీరాములు. కమలాకర్ .అక్బర్. బైసర్. గడ్డం శేఖర్. మహేందర్. వెంకటేష్. రాజు .యాదయ్య .మహేష్. తదితరులు పాల్గొన్నారు.మాల్ గ్రామంలో జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని జోరుగా ప్రచారం సాగుతోంది. ఆమె మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాల తో ఆర్థికంగా అభివృఎద్ధి చెందిందన్నారు. మాల్ మార్కెట్ లో 50 లక్షల నిధులతో ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయనట్లు తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీలకు ఓట్లు వేస్తే ప్రజలకు కష్టాలు తప్పవన్నారు. అందుకే కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కల్లూరు శివ. వరికుప్పల వెంకటేశు. కొండలు తదితరులు పాల్గొన్నారు.

# తుర్కలపల్లి గాంధీ శంకర్ పల్లి, నాను తండాలో కాంగ్రెస్ పార్టీ జోరందుకున్న ప్రచారం



కేశంపేట్ మేనేజర్ న్యూస్ (నవంబర్ 24) : మండల పరిధిలోని లేమామిడి గ్రామపంచాయతీ పరిధిలోని తుర్కపల్లి గాంధీ శంకర్ పల్లి నాను తండ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా సాగుతుంది. బడా నాయకులు లేకపోయినా కరడుగట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జోరుగా ప్రచారం చేస్తూ... 6 గ్యారెంటీ కార్డు ల గురించి వివరిస్తూ 1. మహాలక్ష్మి మహిళలకు ప్రతినెల 2500 మరియు 500 కు గ్యాస్ సిలిండర్ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం. 2 రైతు భరోసా ప్రతి ఏటా 15 వేల రూపాయలు రైతులకు కౌలు రైతులకు 12 వేల వ్యవసాయ కూలీలకు వరి పంటకు 500 బోనస్. 3 గృఎహజ్యోతి ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం 5 లక్షలు రూపాయలు .ఉద్యమకారులకు 250 చదరవు గజాల ఇంటి స్థలం. 4 యువ వికాసం విద్యార్థులకు రూ" లు .5 లక్షల విద్యా భరోసా కార్డు ..ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ 6 చేయూత నాలుగువేల రూపాయలు నెలవారి పింఛన్ పది లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా, కాంగ్రెస్ అభయహస్తం మనం కలలుగన్న తెలంగాణ... ప్రచారం ముమ్మరం చేశారు. అలాగే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ద్వారా చేతి గుర్తుకు ఓటు వేసే విధంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏ ప్రకాష్ గౌడ్ టీ కిషన్ జి గోపాల్ గౌడ్ ఆంజనేయులు వెలుగు నరసింహులు పాండు వెంకటయ్య శేఖర్ కుమార్ టి ఆంజనేయులు దిద్దెలఎల్లయ్య దిద్దెల జంగయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిని ఆదరించండి పైలెట్‌ని గెలిపించండి

## ★ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైలెట్

తాండూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః తాండూరులో తమ చేసిన అభివృద్ధిని ఆదరించి మరోసారి ఓటు వేసి గెలిపించాలని తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాత తాండూర్, ముర్షద్ దర్గా సమీపంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బస్తీ దవఖానతో వైద్యాన్ని సామాన్యుల చెంతకు తెచ్చానన్నారు. జిల్లా ఆస్పత్రిని అధ్వాన్న స్థితి నుండి అభివృద్ధి స్థితికి చేర్చినట్లు తెలిపారు. కాలుష్య రహిత తాండూర్ తన కళ అని దానిని రెండు సంవత్సరాల్లో సాధిస్తానని తెలిపారు.

**పార్టీలోకి భారీగా చేరికలు**

తాండూరులో బీఆర్ఎస్ దూకుడు పెంచుతోంది. ఇతర పార్టీల నేతలు



ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

స్వచ్ఛందంగా ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ కండువా కప్పుకుంటున్నారు. అందులో భాగంగా ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలు అభివృద్ధి వైపు చూస్తున్నారు. దీంతో బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. శుక్రవారం తాండూరు మండలం సిరిగిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు భారీ సంఖ్యలో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు.

# గాలి మాటలు చెప్పే కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

## వికారాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. మెతుకు ఆనంద్



వికారాబదాద్ రూరల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 24)ః గాలి మాటలు చెప్పే కాంగ్రెస్ ను నమ్మి మోసపోవద్దని వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని ఎన్నెపల్లి వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ... కెసిఆర్ సార్ వస్తేనే సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగుతాయన్నారు. మొదటి క్రమసంఖ్యలో ఉన్న కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు.



# కర్ణాటక మద్యం తెలంగాణలో విక్రయం

## ★ ఎక్సైజ్ సీఐ అనంతయ్య



పట్టుబడ్డ మద్యం బాటిల్లు.

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః తెలంగాణ కర్ణాటక బార్డర్ సమీపంలో కర్ణాటక నుండి అక్రమంగా మద్యం అమ్ముతున్న విషయం తెలుసుకున్న తాండూర్ ఎక్సైజ్ సీఐ అనంతయ్య శుక్రవారం తాండూరు మండల పరిధిలోని కరణ్ కోట్ భోగిపూర్ సత్తర్యాల మార్గమధ్యలో స్థానిక ఎక్సైజ్ సీఐతో పాటు కానిస్టేబుళ్లు దాడి నిర్వహించి 104 మద్యం బాటిల్లు, 12 బీరు బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. తమ వాహనాన్ని గుర్తించి మద్యం అమ్ముతున్న వ్యక్తి పరారీ అయ్యారని అక్కడున్న మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అనంతయ్య పేర్కొన్నారు. కర్ణాటక నుండి అక్రమంగా తీసుకువచ్చి మద్యాన్ని అమ్ముతున్న వ్యక్తిని త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఓటర్లను బలోపేతం చేయడానికి కర్ణాటక నుండి తీసుకువచ్చి అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తే వారిపై కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ దాడులలో సిబ్బంది కిషోర్, మహేష్,రాజేందర్, భీమయ్యలు పాల్గొన్నారు.

# ప్రసాదన్నకే మా మద్దతు

## ★ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్



సమావేశంలో పాల్గొన్న ముదిరాజ్ నాయకులు

వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్ (నవంబర్ 24)ః గతంలో కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ లని గుర్తించి అనేక పదవులు ఇచ్చిందని,నేడు బీఆర్ఎస్‌లో కేసీఆర్ ఒక ఎమ్మెల్యే టికెట్ కూడా ముదిరాజ్ లకు కేటాయిం చలేదని మండిపడ్డారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో ముదిరాజ్ బంధువులు విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ... .మళ్ళీ ముదిరాజ్ లను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని, ముదిరాజులందరూ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఓటు వేయాలని అన్నారు.వికారాబాద్ నియోజక వర్గంలో 50 వెయ్యిల ఓట్లు ఉన్నాయని ముక్కుమడిగా కాంగ్రెస్ కు పడతాయని ధీమా వ్యక్తంచేశారు.కులగణన మేనిఫెస్టో లో కాంగ్రెస్ చేర్చింది దానితో ముదిరాజ్ లకు లాభం చేకూరుతుంది.బిసి డి నుంచి బిసి ఏ లోకి మార్చుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక బిసి బందులో ముదిరాజ్ లను చేర్చకుండా ముదిరాజ్ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిందని వివరించారు. వికారాబాద్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ కు ఓటు వేసి గెలిపిస్తామని ముదిరాజ్ బంధులందరు అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు నర్సింహులు, లక్ష్మణ్,సాయన్న తదితరులు ఉన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ స్థిర ప్రతిష్ట మహోత్సవం

## ★ పాల్గొన్న బీఆరెస్ రాష్ట్ర నాయకుడు నక్కా ప్రభాకర్ గౌడ్



శామిరేపేట, మేజర్ న్యూస్ (నవంబర్ 24)ః కనుల పండువుగా శ్రీ రేణుక ఎల్లమ్మ స్థిర ప్రతిష్ట మహోత్సవం దేవరయంజాల్ గౌడ సంఘం అద్వర్యంలో జరిగింది.తూంకుంట మున్సిపాలిటీ దేవరయాంజల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ స్థిర ప్రతిష్ట మహోత్సవానికి హాజరైన కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ... శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరారు, ప్రజలు అందరూ శ్రీ రేణుక ఎల్లమ్మ ను దర్శించుకుని ప్రశాంతమైన వాతావరణంలో పూజలు నిర్వహిస్తున్నందుకు కమిటీ సభ్యులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# హీమోగ్లోబిన్ శాతం పెంచడం న్యూట్రిషన్ కిట్ల లక్ష్యం

## ★ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మాధురి



న్యూట్రిషన్ కిట్ల పంపిణీలో వైద్య సిబ్బంది.

కుల్కచర్ల, మేజర్ న్యూస్(నవంబర్24):మాతా శిశు సంరక్షణ కొరకు తెలంగాణ ప్రభుత్వం న్యూట్రిషన్ కిట్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మాధురి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... గర్భిణీ స్త్రీలలో వచ్చే రక్తహీనతను అరికట్టడానికి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని మెరుగుపరచ డానికి ప్రభుత్వం అందిస్తున్న న్యూట్రిషన్ కిట్ బాగా ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. ఉమ్మడి మండలంలో 70 మంది మహిళలకు కిట్లు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓచంద్ర ప్రకాష్,డాక్టర్ ప్రశాంతి, శివాని,రత్న లత సూపర్వైజర్‌లు యాదమ్మ విజయలక్ష్మి,సుజాత రత్నమ్మ గౌరీ,మైభమ్మ జంగమ్మ భారతమ్మ సుజాత జ్యోతి శ్రీలత హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనురాగ్ యూనివర్సిటీలో ఉచిత కంటి వైద్య శిబిరం



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(నవంబర్, 24): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో 62వ జాతీయ ఫార్మసీ వీక్ -2023సంద ర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్-1 సహకారంతో జూబ్లీహిల్స్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 205 మంది టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది, విద్యార్థులకు కంటి పరీక్షలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ డా.వసుధాబక్షి, ఎన్ఎస్ఎస్ విభాగం కోఆర్డినేటర్ డా.జి.బాబా శంకర్‌రావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(నవంబర్, 24): మండలంలోని అవుశాపూర్‌లో మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ సీనియర్ నాయకులు దొంకెని శంకర్‌గౌడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు కంచర్ల వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రమేష్, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఆరు గ్యారంటీ హామీలను వివరించారు.

# బీఆర్ఎస్‌తోనే మైనార్టీల అభివృద్ధి



-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మంచి వాడు
-కారు గుర్తుకు ఓటేసి యాదయ్యను గెలిపించండి
-హెూంశాఖ మంత్రి మహమూద్ అలీ
నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం
-ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 24) ః బీఆర్ఎస్‌తోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యమని హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని కెజీఆర్ గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసంగించారు. మైనార్టీల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని, ముస్లిం కోసం షాదీముబారక్ పథకం కింద రూ. 2300 కోట్లు ఇచ్చారని తెలిపారు. దేశంలో ఎవరు చేయని పనులు సీఎం కేసీఆర్ చేశారని, గాంధీ తర్వాత కేసీఆర్ స్వాంత్రత్యం తీసుకొచ్చి తెలంగాణ మరో గాంధీ అయ్యాడని, ఆంధ్రపాలకుల నుంచి తెలంగాణ తెచ్చి మనకు విముక్తి కల్పించారన్నారు. కొన్నేళ్లు పాలించిన కాంగ్రెస్ మైనార్టీలకు రూ. 933 కోట్లు ఇస్తే 2014లో రూ. 1200 కోట్ల బడ్జెట్ మైనార్టీలకు కేటాయించరన్నారు. కేసీఆర్ పాలనలో విద్యా అభివృద్ధికి స్కూల్స్, కాలేజ్‌లు, గురుకులాలు, రెసిడెన్సియల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంటర్ మొదలుకొని అమెరికా చదువుల కోసం రూ. 20లక్షలు ఇవ్వడం జరుగుందన్నారు. విదేశీ చదువుల కోసం రూ. 3300 కోట్లు బడ్జెట్ పెడితే రూ. 490 కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 50 లక్షల మైనార్టీలు ఉన్నారని, మతాలకు అతీతంగా సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చాలా మంచివాడు అని, కారు గుర్తుకు ఓటేసి యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నియోజకవర్గం ఇంచార్జీ కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ముస్లీంలు బీఆర్ఎస్‌కు ఓటు వేస్తున్నారని తెలిపారు. కర్ణాటకలో అధికారంలోకి రాగానే బురక భజరంగ్‌దళ్ కాంగ్రెస్ పార్టీగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ముస్లీంలకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వలేదని, బీఆర్ఎస్ ముస్లీంలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కాంగ్రెస్, బీజేపీలు రెండు ఒక్కటే అన్నారు. కాలే యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం ః ఎమ్మెల్యే కాలే యాదయ్య..

చేవెళ్ల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని, మైనార్టీలంతా బీఆర్ఎస్ మద్ధతు తెలుపాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బీఆర్ఎస్



ప్రభుత్వంలో పేదలకు అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందుతున్నాయని, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి మంచి పథకాలు ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మరిన్ని పథకాలు తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం, పింఛన్లు 5016, 400 గ్యాస్ సిలిండర్, రైతుబందు 16వేలకు పెంపు, 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ. 3వేల పింఛన్ ఇస్తుందన్నారు. ఈ పథకాలు అందలంటే కేసీఆర్‌ను గెలిపించాలని కోరారు. రైతులకు 3 గంటల కరెంట కావాలా... నాణ్యమైన 24 గంటల కరెంట్ కావాలా...కేంద్ర ప్రభుత్వం సహకారం లేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థిపై ఎన్నో కేసులు ఉన్నాయని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మండలపార్టీ అధ్యక్ష,కార్యదర్శి ప్రభాకర్, నరేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్‌చైర్మెన్ మిట్ట రంగారెడ్డి, బ్యాగరి నర్సింలు, సర్పంచులు వెంకటేషంగుప్తా, రహీమాబేగం, జహంగీర్, శేరి శివారెడ్డి, లావణ్యశంకర్, భీమయ్య, నరహరిరెడ్డి, మాజీ సర్పంచులు జంగారెడ్డి, డైరెక్టర్ ఫయాజ్, మాజీ ఎంపీటీసీ శేరి పెంటారెడ్డి, నాయకులు కుంచం కుమార్, మాసన్నగారి మాణిక్యరెడ్డి, అలీ, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, మంగలి యాదగిరి, అబ్దుల్ ఘని, గుడుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, అత్తెల్లి రాఘవేందర్‌రెడ్డి, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి బహిరంగసభను విజయవంతం చేయాలి

– నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణయాదవ్



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 24): షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ విజయాన్ని కాంక్షించి శనివారం నియోజకవర్గ కేంద్రంలో టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు నందిగామ మండలం నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణయాదవ్ తెలిపారు. బహిరంగ సభకు రైతులు, మహిళలు,నిరుద్యోగులు , యువకులు కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈమేరకు శుక్రవారం కావలి కృష్ణయాదవ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి బహిరంగ సభ వివరాలను వెల్లడిస్తూ పాత జాతీయ రహదారి పక్కన యాగశాల స్థలం వద్ద కాంగ్రెస్ భారీ బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ప్రజలు, పార్టీ శ్రేణులంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీదే విజయం

★మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 24): మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని మాజీ జడ్పీఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి గెలుపును కాంక్షిస్తూ కాంగ్రెస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని పులిమామిడి, ధన్నారం, చిప్పలపల్లి, మురళీనగర్, దావూద్‌గూడ తండ గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షుడు సబావత్ కృష్ణానాయక్, జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీలను వివరిస్తూ లక్ష్మారెడ్డి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, సీనియర్ నాయకుడు సత్యనారాయణ, ప్రచారం కమిటీ సభ్యులు సరికొండ మల్లేష్, ప్రధానకార్యదర్శి బి.భూపాల్‌రెడ్డి,సోషల్ మీడియా అధ్యక్షుడు పిరాటి సిద్దేశ్వర్ గౌడ్, మండల ప్రచారకమిటీ అధ్యక్షుడు ఎగ్గిడి కృష్ణ, సీనియర్ నాయకులు బుక్క పాండు రంగారెడ్డి, మోహన్ నాయక్, మంగలి మల్లయ్య, పరమేష్, సబావత్ నరేందర్ నాయక్, శేఖర్, పిరాటి శేఖర్, బన్సిలాల్, ఉపేందర్, రవి, కిషన్, బిక్కు నాయక్, కిరణ్, జయందర్, జగదీష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుజ

## కారులో తరలిస్తున్న 35 లక్షలు పట్టుకున్న ఎస్‌వోటి పోలీసులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 24): కారులో తరలిస్తున్న 35 లక్షల రూపా యలను చాకచక్యంగా వెంబ డించి పట్టుకున్నట్లు ఎల్‌బినగర్ ఎస్‌వోటి పోలీసులు శుక్రవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డబ్బులను తరలిస్తున్న కారును కందుకూరు, మీర్‌ఖాన్‌పేట్ ఫార్మాసిటీలో పడిపడిన కారులో డబ్బులతో పాటు, యాదగిరిరెడ్డి, సబావత్ బిచ్చా నాయక్, నర్సింహలను అదుపులోకి తీసుకని కందుకూరు సీఐ అప్ప చెప్పినట్లు వారు వివరించారు. డబ్బులు ఉన్న కారులో కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి సంబంధించిన కరపత్రాలు ఉన్నట్లు తెలిపారు. డబ్బుతో పాటు, కారును సీజ్ చేసి కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. కందుకూరులో పట్టుపడ్డ 35 లక్షలు కసిరెడ్డి నారాయణరెడ్డి వి అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను ప్రజలు నమ్మి మోసపోవద్దు

-బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి సబితాఇంద్రారెడ్డి
-కర్ణాటక ప్రజలకు హామి ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసింది
-అభివృద్ధి చేసిన పార్టీకి మద్దుతుగా నిలబడాలి
-కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరిన సబితారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 24):కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన ఐదు గ్యారంటీలను ఇయ్యకుండా మోసం చేసి తెలంగాణలో 6 గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేయాలని సూస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం కందుకూరు మండలంలోని నేదునూరు, దాసర్లపల్లి, సాయిరెడ్డి గూడ, ముచ్చర్ల, సార్లరావులపల్లి, దెబ్బడగూడ, కందుకూరు మండల కేంద్రంలో జరిగిన ఎన్నికల సభల్లో ప్రసగించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హమీలను నమ్మి కర్ణాటకలో ప్రజలు ఓటు వేసి అధికారాన్ని ఇస్తే ప్రజలకు నరకం చూపిస్తున్నారని తెలిపారు. కర్నాటక ఎన్నికల సమయంలో అరచేతిలో వైకుంఠం చూపారని, నేడు వారు ప్రకటించిన ప్రథకాలు అమలు చేయక నరకం చేపుతున్నారని ఎద్దేవా చేశారు. కర్నాటకలో ఫెల్యూర్ మోడల్‌ను మెడలో వేసుకుని తెలంగాణకు వస్తున్నారని అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన పథకాలను ఇతర రాష్ట్రాలు అనుసరిస్తుంటే, కాంగ్రెస్ నాయకులు కర్నాటక మోడల్‌ను అమలు చేస్తామని చెపుతుంటే నవ్వొస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తామని కబుర్లు చెబుతున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు వారు పాలిస్తున్న రాష్ట్రాలలో అమలు చేస్తే బాగుంటుందని సూచించారు. మహేశ్వరంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు డబ్బుల సంచులతో గెలవాలని చూస్తున్నారని, వారి ప్రయత్నాలు ప్రజలు తిప్పికొడుతారని పేర్కొన్నారు. నా వెనుక ప్రజా బలం, బలగం ముందు వారి ఆటలు సాగవన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు చాలా కీలకమైనవని, ప్రజలు బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.



తెలంగాణ రాష్ట్రానికి గుండు ఇచ్చిన మోడి దేవుడని బీజేపీ నాయకులు అనడం సిగ్గుచేటన్నారు. తెలంగాణలో అభివృద్ధి చేసింది కేసీఆర్ అని, భవిషత్‌లో చేసేది కూడా కేసీఆర్ అని మంత్రి పేర్కొన్నారు. గ్రామాలు మాపాలనలో అన్ని హంగులు తీర్చిదిద్దుకున్నాయని అన్నారు. తెల్ల రేషన్ కార్డుపై సన్నబియ్యం అందిస్తామని, ప్రతి పేద మహిళలకు 3 వేల రూపాయలు , 4 వందలకే గ్యాస్ లిండర్,ఆసరా పెన్షన్లు 5016 పెంచబోతున్నామని పేర్కొన్నారు. కందుకూరు అనే రంగాలలో అభివృద్ధి సాధంచిందని, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించి మరింత అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తానని మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో కార్యక్రమంలోజడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్, సోసైటి చైర్మన్ చంద్రశేఖర్, వైస్ చైర్మన్ విజేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు కాసుల రామకృష్ణారెడ్డి, బాలమణిఅశోక్ ముదిరాజ్, రామచంద్రారెడ్డి, మహేష్, రజితప్రవీన్ నాయక్, వరికుప్పల గోవర్ధన్,ఎంపీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, ఇందిరదేవేందర్, యాదయ్య,రాములు,సురేష్. ఉపసర్పంచ్‌లు బండ రవిందర్, పల్స వెంకటేష్ గౌడ్, కొండల్‌రెడ్డి, నాయకులు లక్ష్మీనర్సింహరెడ్డి, ఆనేగౌని ఆంజనేయులు, గణేష్ రెడ్డి, దామోదర్ గౌడ్, మేఘనాథ్‌రెడ్డి, లచ్చ నాయక్, సాయిలు, ఆనంద్, వెంకటయ్య, అమరేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కాకి రవి, దీక్షిత్‌రెడ్డి, దేరంగుల మోహన్, మహిపాల్‌రెడ్డి, నర్సింహ, బాలునాయక్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలే జైపాల్‌యాదవ్‌ను గెలిపిస్తాయి

★గిరికొత్తపల్లిలో సర్పంచ్ పద్మశ్రీనివాస్, ఎంపిటిసి సరితాబ్రహ్మంగౌడ్‌ల ఆధ్వర్యంలో ముమ్మరంగా ఇంటింటికి బిఆర్ఎస్ కార్యక్రమం

★కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను గెలిపించాలని ప్రజలకు వినతి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 24): మాడ్గుల మండలం గిరికొత్తపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ ఆదిమల్ల పద్మశ్రీనివాస్, ఎంపిటిసి బండారు సరితాబ్రహ్మంగౌడ్‌ల ఆధ్వర్యంలో ఇంటింటికి బిఆర్ఎస్ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గడిచిన తోమ్మిదిన్నరేండ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలోని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ , అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు ఈ ఎన్నికల్లో మరోమారు అధికారంలోకి వచ్చాక అమలుచేసే పథకాలను వారు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఎంపిటిసిలు మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి బిఆర్ఎస్ అభ్యర్థి గుర్కా జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజాసమస్యల పరిష్కారంలో అపార అనుభవం కలిగిన నేత జైపాల్‌యాదవ్ ఇప్పటికే మూడు పర్యాయాలు శాసనసభ్యులుగా పనిచేశారని, ఈ ఎన్నికల్లో ఆయనను గెలిపిస్తే మంత్రిపదవి దక్కి కల్వకుర్తి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రజలంతా కారు గుర్తుకు ఓటువేసి జైపాల్‌యాదవ్‌ను గెలిపించాలని సర్పంచ్ పద్మశ్రీనివాస్, ఎంపిటిసి సరితాబ్రహ్మంగౌడ్‌లు విన్నపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## బహుజన వాదమే తన వాదమంటు ప్రచారంలో దూసుకు పోతున్న డా. వీరబోగ వసంత రాయలు

-యువతకు నైపుణ్య శిక్షణ - ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ -ఉపాది అవకాశాలు మెరుగు పరుస్తా

-సామాజిక సేవకున్ని గెలిపించండి : స్వతంత్ర అభ్యర్ది డా. వీర బోగ వసంత రాయలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబహుజన వాదమే తన వాదమంటు ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కాలనీలను చుట్టేస్తు ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నాడు స్వతంత్ర అభ్యర్ది సామాజిక కార్యకర్త డా. వీరబోగ వసంత రాయలు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు సమాజ హితం కోసం నిరంతరం కృషి చేస్తున్న తనకు సేవకుడిగా ఎల్బీనగర్ ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు అవకాశాలు కల్పించాలని ఆయన కోరుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన ఎల్బీనగర్‌లో పారిశుద్య కార్మికులను కలిసి నిత్యంకాలనీలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న పారిశుద్య కార్మికులు నిజమైన దేవుళ్లు అంటు వారికి పాదాభివందనం చేశారు. సామాజిక సేవకున్ని బడుగుల బిడ్డను తన కుట్టు మిషన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బడుగుత బలహీనవార్గాల ఆశాజ్యోతిగా ఎల్లపుడు ప్రజాసేవకై నేటి యువతకు ఆదర్శంగా, భావి తరాలకు దారి చూపే వ్యక్తిగా ఉంటానని తనకు మద్దతు ప్రకటించి గెలిపించాలన్నారు. నియోజకవర్గంలో ఇండ్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు వచ్చే విధంగా, యువతకు నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ అందిస్తానని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తనని ఆయన హామీ ఇచ్చారు. నిరంతరం కాలనీల పరిశుభ్రతలో ఉండే పారిశుద్య కార్మికులకు ఇళ్ల పట్టాలు, ఉచిత కరెంటు, వారి పిల్లలకు బంగారు భవిష్యత్తు అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. నియోకవర్గంలోని కాలనీల వాసుల నుంచి తనకు మంచి స్పందన వస్తుందని ప్రజల ఆశీర్వాదంతో తన గెలుపు ఖాయమని ఈ సందర్భంగా డా. వీర బోగ వసంత రాయలు ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్‌కు అధికారమే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలి

– సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్



కొత్తూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 23):షాద్‌నగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసి వీర్లపల్లి ఘనవిజయం, తెలంగాణలో కాంగ్రెస్‌కు అధికారమే లక్ష్యంగా శనివారం షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి బహిరంగసభకు కొత్తూర్ మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, అన్నివర్గాల ప్రజలంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎస్.బి.పల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్ కోరారు. నియంత పాలనకు చరమగీతం పాడి తెలంగాణను అభివృద్ధి చేసుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం అంబటి ప్రభాకర్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరుకానున్న బహిరంగసభ వివరాలను వెల్లడించారు.

## మసీదులో ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ మేజర్ న్యూస్ : ఉప్పల్ లోని భరత్ నగర్ లో ఉన్న మజీద్ ఈ కుతుబ్ షాహి మసీదులో జరుగుతున్న ప్రార్థనల్లో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా వెన్నుదన్నుగా నిలిచారని, ముస్లిం మైనార్టీ సోదరులకు కాంగ్రెస్ పార్టీతో న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు అందుకోసమే కాంగ్రెస్ పార్టీ వారి కోసం ప్రత్యేకంగా ముస్లిం డిక్లరేషన్ ప్రవేశపెట్టిందని తెలిపారు రేపు 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో తమందరు కాంగ్రెస్ పార్టీ చేయ గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని వారిని కోరారు.

## బీజేపీ, కాంగ్రెస్ తోడుదొంగలుః కాలేరు వెంకటేశ

అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తోడు దొంగలని, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం అంబర్ పేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కాచిగూడ లోని బాలప్ప బాడ, చెప్పల్ బజార్ మెయిన్ రోడ్, రాఘవేంద్ర స్వామి ఆలయం వీధి, ఎస్వీ హాస్పిటల్ లేన్ లో డివిజన్ ప్రెసిడెంట్ నేతృత్వంలో పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్న, ఎన్నికల ప్రచార పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో అభివృద్ధి జరిగిందన్నారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంబర్‌పేటలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మాయ మాటలను నమ్మొద్దన్నారు. బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రి సబితారెడ్డి విజయాన్ని ఏవరు ఆపలేరు-మహ్మద్ సమీరుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃమహేశ్వరం నియోజకవర్గంనుంచి రాష్ట్ర మంత్రి పి. సబితారెడ్డి విజయంను ఏ శక్తులు ఆపరేరని,సి.ఎం. కె.సి.ఆర్. అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం చేకూర్చడంవల్ల,త్వరలో జరిగే అసెంబ్లీ ఏన్నికల్లో మహేశ్వరంలో బి.ఆర్.ఎస్. పార్టీ తరపున ఏన్నికల్లో పోటీ చేస్తున్న పి. సబితారెడ్డి ఘన విజయం సాధించడం తథ్యమని బి.ఆర్.ఎస్. రాష్ట్ర మైనార్టీ సెల్ సీనియర్ నేత మహ్మద్ సమీరుద్దీన్ జోస్యం పలికారు. శుక్రవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహ్మద్ సమీరుద్దీన్ మాట్లాడుతూ మహేశ్వరంను ఆదర్శవంతమైన నియోజకవర్గంలో తీర్చిదిద్దిన ఘనత సబితారెడ్డిదేనని,ఇక్కడి నియోజకవర్గం ప్రజలుసైతం ఆమె నాయకత్వాన్ని బలపరుస్తున్నారని,కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సమస్యలను తీర్చడంతో,ఈ నియోజకవర్గం ఆదర్శవంతంగా రూపుదిద్దుకుందని ఆయన చెప్పారు. సి.ఎం.కె.సి.ఆర్. ముస్లీం మైనార్టీల సంక్షేమానికి ఏనలేని సేవలు అందిస్తున్నారని,ఈసారి జరిగే ఏన్నికల్లో ముస్లీం మైనార్టీలుసైతం బి.ఆర్.ఎస్.పార్టీ గుర్తు అయిన కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు.

భోలక్‌పూర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసింది.ముస్లీం మైనార్టీలకు అండగా కాంగ్రెస్ నిరంతరం పనిచేస్తుందని ముషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులుభోలక్ పూర్,ముషీరాబాద్‌లో ప్రచారంచేసారు.కట్టమైసమ్మ,గాంధీనగర్, భోలక్‌పూర్,సగర్‌తాల్ హాస్పటల్, ఫిష్ మార్కెట్, రాంగనగర్ క్రాస్‌రోడ్స్‌లోప్రచారం చేసారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్



## కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆరు గ్యారంటీలు అమలు





ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బాలాపూర్ బస్తి, రామకృష్ణ నగర్, ఆజం బహదూర్ నగర్ లో స్థానిక ఓటర్లను కలిసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత,తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగుతుందని, కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ రూ.లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ నుంచి విముక్తి చేస్తామని, రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీని కూకటివేళ్లతో పెకిలించడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు అందుకే కాంగ్రెస్ కి ఓటు వేసి ఖైరతాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించాలని, తన తండ్రి పిజెఆర్ గారి లాగా అందరికీ ఒక కుటుంబ సభ్యురాలుగా అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చూస్తానని ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి తెలియజేశారు నేను కార్పొరేటర్ గా ఉన్నప్పుడే రామకృష్ణ నగర్ బస్తీ వాసులకు పట్టాలు ఇప్పించడం జరిగిందని , కమ్యూనిటీ హాల్ తో పాటు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎర్రమంజిల్ కోటర్స్ ఆనుకొని ఉన్నటువంటి ఇండ్లను గతంలో బి ఆర్ఎస్ ప్రభుత్వమే 58 జీవో కిందా రెగ్యులర్ చేసినప్పటికీని బి ఆర్ఎస్ ప్రభుత్వమే అర్ధరాత్రి వచ్చి సామాన్లు బయట వేసి పోలీసుల పహారా తో ఇండ్లను కూల్చి వేయడం జరిగింది, ఇండ్లు రెగ్యులరైజ్ వాళ్లే చేస్తారు ,ఇండ్లలో ఉన్న వారిని రోడ్డుపై వేసి ఇల్లు వాళ్లే కులుస్తారు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇస్తామనిఇండ్లు లేని పేద ప్రజలందరికీ రాజీవ్ గృహకల్ప ద్వారా ఇండ్లు నిర్మిస్తామని,ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండే నాయకులు కావాలా లేక ఎలక్షన్ ల ముందు వచ్చి పోయే నాయకులు కావాలా ఆలోచించాలని, ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి దానం నాగేందర్,బిజెపి వాళ్లు వస్తున్నారు అని వాళ్ల నుంచి ప్రజలు జాగ్రత్తగా ఉండి ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని, పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని, విజయ రెడ్డి గుర్తు చేశారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు , పలు డివిజన్ల అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.